## రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అతి స్వల్ప కాలంలోనే అత్యధిక మంది పాఠకుల మన్ననలు పొందుతూ ముందుకు దూసుకెళ్తున్న క్విక్ టుడే దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను



అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

EDITOR: G.BUCHI REDDY 8125972476

quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487 క్విక్ టుడే QUICK TODAY తెలుగు దినపత్రిక



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487


# క్విక్ టుడే

QUICK TODAY తెలుగు దినపత్రిక

QUICK TODAY Tv తెలుగు 8125972476

మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 223 | మంగళవారం | 19-05- 2026 | వెల: 3 రూ./- | పేజీలు : 8

MALKAJGIRI | Volume: 3 | Issue: 223 | Tuesday | 19-05- 2026 | Price: ₹3/- | Pages: 8

## మత ఆధారిత సంక్షేమ పథకాలు రద్దు

బెంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం

ఇమామ్‌లు, పూజారులకు గౌరవ వేతనం రద్దు

అన్నపూర్ణ పథకం కింద అర్హులైన మహిళలకు రూ.3వేల సాయం 4



## రోడ్లపై నమాజ్ చేస్తామంటే కుదరదు

ముస్లింలకు సీఎం యోగీ ఆదిత్యానాథ్ హెచ్చరిక 3

## భారత్-నార్వే మధ్య

# వ్యూహాత్మక భాగస్వామ్యం



### మరింత పటిష్టంగా ఇరు దేశాల బంధం

ఇంధనం, ఆవిష్కరణలు, సాంకేతికతలలో సహకారం

ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఏర్పాటు

నార్వే పర్యటనలో ప్రధాని మోదీ కీలక ప్రకటన

**న్యూఢిల్లీ, మే18:** భారత్`నార్వే సంబంధాలను కొత్త స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. అలాగే స్వచ్ఛ ఇంధనం, సముద్ర రంగం, ఆవిష్కరణలు, సాంకేతికతలలో సహకారాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు ప్రధాని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్‌కు మద్దతుగా నిలిచినందుకు నార్వే ప్రభుత్వానికి మోదీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక అస్థిరత పెరుగుతున్న సమయంలో భారత్`యూరప్ భాగస్వామ్యం మరింత కీలకమైందని మోదీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, అంతర్జాతీయ నిబంధనలు, శాంతి భద్రతల పరిరక్షణలో భారత్, యూరప్ కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. భారత్`ఈయూ మధ్య

మిగతా 2లో



## కేరళం సీఎంగా సతీశన్ ప్రమాణం



ఆయనతోపాటు 20 మంది మంత్రులకు ఛాన్స్

హాజరైన రాహుల్, ప్రియాంక, ఖర్గే, రేవంత్ రెడ్డి

**తిరువనంతపురం, మే18:** కేరళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీడీ సతీశన్ కేరళం రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఉదయం గవర్నర్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. కాగా, మొత్తం 20 మందితో మంత్రివర్గం ఏర్పాటు అయింది. సతీశన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగా.. 20 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. 20 మందిలో 14 మంది

మిగతా 2లో



## బండి భగీరథ్‌పై అదనపు సెక్షన్లు

మరింత పకడ్బందీగా కేసు విచారణ

**హైదరాబాద్, మే18(క్విక్ టుడే న్యూస్):** పోక్సో కేసులో అరెస్టయిన బండి భగీరథ్‌పై పోలీసులు మరో సెక్షన్ అదనంగా చేర్చారు. బీఎనఎస్ 64(2)(ఓ) సెక్షన్‌ను నమోదు చేశారు. బాధితురాలిపై పలుమార్లు అత్యాచారం చేశాడనే ఆరోపణలపై ఈ సెక్షన్ దర్యాప్తు అధికారులు జత చేశారు. దీనిప్రకారం నేరం రుజువైతే పదేళ్లకు మించి జైలు శిక్ష పడే

మిగతా 2లో

## చెట్లను నరకొద్దు

కేబీఆర్ పార్క్ చుట్టూ చెట్ల నరికివేతపై సుప్రీం కోర్టు స్టే

సుప్రీం ఆదేశాలతో నిలిచి పోనున్న ఫ్లై ఓవర్ నిర్మాణాలు 4





## నక్సల్స్ రహిత సమాజమే లక్ష్యం

తెలంగాణ అధికారులకు అమిత్‌షా సన్మానం

నక్సలిజం విముక్తికి కృషి చేసిన పోలీసులు


వారి సేవలు అసామాన్యమని మంత్రి కితాబు 3

## న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో ఏపీ అగ్రగామి

న్యూక్లియర్ ఎనర్జీ పరిశ్రమ కొత్త దశ

యూఎస్`ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ ఫోరంలో లోకేశ్ 4



## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

ట్రక్కును ఢీకొన్న కంటెయినర్.. 10మంది మృతి 4



## సిరిసిల్లలో ఉద్రిక్తత

బండి సంజయ్ రాజీనామా కోరుతూ ఆందోళన

సిరిసిల్లలో బీఆర్ఎస్, బీజేపీల మధ్య ఘర్షణ

**రాజన్న సిరిసిల్ల, మే18(క్విక్ టుడే న్యూస్):** సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఉద్రిక్తత నెలకొంది. బండి భగీరథ్ పోక్సో కేసులో అరెస్టయిన నేపథ్యంలో కేంద్రమంత్రి బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలని పాత బస్టాండ్ వద్ద నిరసన తెలుపుతున్న బీఆరఎస్

మిగతా 2లో

## ప్రమాదాల నివారణలో 'గోల్డెన్ అవర్' కీలకం

తక్షణం స్పందిస్తే ప్రమాదాల నివారణ సాధ్యం

మాక్ డ్రిల్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, మే18(క్విక్ టుడే న్యూస్):** ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడడం, వీలైనంత వరకూ ఆస్తులకు నష్టం కలగకుండా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు ప్రపంచస్థాయి సాంకేతికతతో విపత్తు రక్షణ



మిగతా 2లో



## దారుణం

అప్పులు తీర్చమన్నందుకు హత్యలు

మరో ఆరుగురిని హత్య చేసేందుకు ప్లాన్

జంటహత్యల కేసులో సంచలన విషయాలు

**రంగారెడ్డి, మే18(క్విక్ టుడే న్యూస్):** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ జంట హత్యల కేసులో పోలీసుల దర్యాప్తు కొన సాగుతోంది. నిందితుల విచారణలో విస్తుగొలిపే విషయాలు వెలుగులోకి వచ్చాయి. తమకు అప్పు ఇచ్చిన 8 మందినీ చంపేందుకు కరీమా బేగం దంపతులు, మరో వ్యక్తి పథక రచన చేశారు. పోలీసుల దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగుచూశాయి. హత్యకు ప్లాన్ చేసిన 8 మంది మహిళల్లో ఇద్దరిని చంపగా.. మరో ఆరుగురిని కూడా అక్కడికి

మిగతా 2లో

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
మంగళవారం 19 మే 2026
quicktodaynews.com


# కేరళం సీఎంగా సతీశన్ ప్రమాణం

తొలిసారిగా బాధ్యతలు చేపట్టినవారే కావడం గమనార్హం. సామాజిక, ప్రాంతీయ, మిత్రపక్షాల సవిÖకరణాలను పరిగణనలోకి తీసుకుని కాంగ్రెస్ అధిష్ఠానం మంత్రులను ఎంపిక చేసింది. దీంతో దశాబ్దం తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యÖడీఎఫ్) తిరిగి అధికారంలోకి వచ్చింది. కేరళ ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతలు చేపట్టిన మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, సిద్ధరామయ్య, సుఖ్వీందర్ సింగ్ సుఖు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తదితరులు హాజరయ్యారు. పార్టీ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. సీఎం సతీశన్ ఆర్థిక, ఓడరేవుల శాఖలతో సహా పలు కీలక పోర్ట్‌ఫోలియ ◌ోలను తనవద్దే ఉంచుకునే అవకాశం ఉంది. సీనియర్





కాంగ్రెస్ నేత రమేష్ చెన్నితాలకు విజిలెన్స్‌తో పాటు హోం శాఖ బాధ్యతలను అప్పగించనున్నట్లు తెలుస్తోంది. కేరళ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్‌కు రెవెన్యూశాఖ కేటాయించాలని యÖడీఎఫ్ నిర్ణయం తీసుకుంది. ఇకపోతే కొచ్చికి సవిÖపంలోని నెట్టూర్‌లో 1964లో వీడీ సతీశన్ జన్మించారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన ఆయన.. సామాజిక కార్యకర్తగానూ పేరొందారు. కేరళ విద్యార్థి విభాగంతో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. తర్వాత యÖత్ కాంగ్రెస్‌లో చేరి, పార్టీని బలంగా ముందుకు తీసుకెళ్లారు. తర్వాత కాంగ్రెస్‌లో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ప్రజానేతగా, సంస్కరణాభిలాషిగా ఎదిగారు. 2001లో పరావూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచి, వరుసగా ఆరుసార్లు విజయం సాధించారు. 2021లో ఆయన కెరీర్ మలుపు తిరిగింది. ఆ ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ గెలుపొందగా.. యÖడీఎఫ్ విపక్షానికే పరిమితమైంది. కానీ ఆయన అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా నియమితులయ్యారు. అవినీతి, గోల్డ్ స్మగ్లింగ్ వివాదం, శాంతి భద్రతలు, పరిపాలనాపరమైన వైఫల్యాలను ఎత్తిచూపి పినరయి విజయన్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారు. అందుకే ప్రస్తుతం సీఎం ఎంపిక కోసం ఏఐసీసీ పరిశీలకులు జరిపిన అభిప్రాయ సేకరణలో కూడా ఎమ్మెల్యేలు, ప్రజలు సతీశన్‌కే మద్దతు ఇచ్చారు.

తరువాయి పేజీ..



## సిరిసిల్లలో ఉద్రిక్తత

నేతలపై బీజేపీ శ్రేణులు దాడికి దిగాయి. ఈ ఘటనలో పలువురు బీఆరఎస్ నేతలు గాయపడ్డారు. బీజేపీ శ్రేణులు దాడికి పాల్పడినప్పటికీ బీఆరఎస్ నేతలు నిరసనలు ఆపలేదు. బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ క్రమంలో ఉద్రిక్తతలు తలెత్తడంతో జిల్లా ఎస్పీ మహేశ్ బి గితే, డీఎస్పీ నాగేంద్రచారి బీజేపీ నేతలను అడ్డుకున్నారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇక బీఆరఎస్ నేతలను సముదాయించి పంపించారు.

## దారుణం

ఫాంహౌస్‌కు పిలిచారు. వారు అక్కడికి వెళ్లకపోవడంతో ప్రాణాలు దక్కించుకున్నారు. ఇద్దరు మహిళల హత్య ఘటన వెలుగు చూసిన తర్వాత తమకూ ప్రాణహాని ఉందంటూ ఆరుగురు మహిళలు పోలీసులను ఆశ్రయించారు. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం ఇందిరమ్మ కాలనీకి చెందిన ఆబేదాబేగం, మహబూబాబీ.. అదే కాలనీలో ఉండే దంపతులు కరీమాబేగం, రెహమాన్, వీరి బంధువు నsTÖ◌ంకు వేర్వేరుగా కొంత డబ్బు అప్పుగా ఇచ్చారు. చాలారోజులు అవడంతో డబ్బులు తిరిగివ్వాలని వారిపై మహిళలిద్దరూ ఒత్తిడి తెచ్చారు. దీంతో వారిని చంపేయాలని కరీమాబేగం, రెహమాన్, నsTÖ◌ం పథకం వేశారు. డబ్బు ఇస్తామని నమ్మించి ముందుగా మహబూబాబీని మొయినాబాద్ సవిÖపంలోని తోల్కట్ట ఫాంహౌస్ వద్దకు తీసుకెళ్లి గొంతు నులిమి హత్య చేసి, అక్కడే గొయ్యి తీసి మృతదేహాన్ని పూడ్చిపెట్టారు. ఆ తరువాత ఆబేదాబేగంను కూడా అక్కడికే తీసుకెళ్లి అదేరీతిలో హత్య చేసి పాతిపెట్టారు. నిందితుల సమాచారంతో తాండూరు గ్రావిÖణ సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, యాలాల ఎస్సై విఠల్‌రెడ్డి, బషీరాబాద్, చేవెళ్ల, మొయినాబాద్ పోలీసు సిబ్బంది చేరుకొని తవ్వకాలు చేపట్టగా మహబూబాబీ అస్థిపంజరం బయటపడింది. తరువాత ఆబేదాబేగం మృతదేహాన్ని వెలికితీశారు. అనంతరం నిందితులను విచారించగా.. అప్పు ఇచ్చిన మరో ఆరుగురు మహిళలనూ చంపేందుకు ప్లాన్ చేసినట్లు షాకింగ్ విషయాన్ని వెల్లడించారు.

## బండి భగీరథ్‌పై అదనపు సెక్షన్లు

అవకాశం ఉంది. ఒక్కోసారి జీవిత ఖైదు కూడా విధించవచ్చు. నెల 8న బాధితురాలైన మైనర్‌పై లైంగిక వేధింపులు జరిగాయంటూ ఆమె తల్లి పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వడానికి వెళ్లినప్పుడు.. పోలీసులు హైడ్రామా మధ్య సెక్షన్ 74, 75 అఫ్ బీఎనఎస్, సెక్షన్ 11 రెడ్ విత్ 12 ఆఫ్ పోక్సో యాక్ట్ 2012 మేరకు కేసులు నమోదు చేశారు. ఆ తరువాత బాధితురాలి నుంచి మహిళా అధికారులు వాంగ్మూలం తీసుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు బాధితురాలు నిజం చెప్పకుండా ఉండేలా ఒత్తిళ్లు తెచ్చారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో అన్ని వైపుల నుంచి ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగడంతో.. ప్రభుత్వం సోమవారం కూకట్‌పల్లి జోన్ డీసీపీ రితిరాజ్‌ను ప్రత్యేక దర్యాప్తు అధికారిగా నియమించింది. వెంటనే దర్యాప్తును చేపట్టిన రితిరాజ్ సోమవారం సాయంత్రం పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఘటన గురించి ఆరా తీశారు. అప్పటికే పోలీసులు బాధితురాలి నుంచి తీసుకున్న వాంగూల్మాన్ని పరిశీలించారు. అందులో స్పష్టత లేకపోవడంతో మరింత లోతుగా దర్యాప్తు ప్రారంభించారు. మంగళవారం నేరుగా బాధితురాలిని కలిసి జరిగిన విషయం తెలుసుకున్నారు. పోక్సో కేసు దర్యాప్తులో మహిళా అధికారులు ఫ్రెండ్లీ వాతావరణంలో బాధితురాలి నుంచి జరిగిన ఘటనకు సంబంధించిన అంశాలను సేకరించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే రితిరాజ్ నేరుగా బాధితురాలి ఇంటికి వెళ్లి ఆమెతో చాలాసేపు మాట్లాడినట్లు తెలిసింది. బాధితురాలు చెప్పిన విషయాలకు పోలీసులు కేసు నమోదు చేసిన సెక్షన్లకు పొంతన లేని విషయాన్ని ఆమె గుర్తించారు. బాధితురాలు చేసిన ఆరోపణలు పోక్సో చట్టంలోని సెక్షన్ 5(1), 6ల పరిధిలోకి వస్తాయి. బాధితురాలిపై పలుమార్లు లైంగికదాడి జరిగినట్టు ఆరోపణలుంటే ఈ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని చట్టం సూచిస్తున్నది. బాధితురాలు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా జరిగిన నేరం అత్యంత తీవ్రమైనదని గ్రహించిన డీసీపీ ఆ మేరకు కేసులో సెక్షన్లను అలర్ట్ చేయించారు. పోక్సో చట్టంలోని సెక్షన్ 5(1) రెడ్ విత్ 6ను జోడించారు. సెక్షన్ల ప్రకారం నేరం రుజువైతే.. నిందితుడికి 20 ఏండ్లకు తగ్గకుండా జైలు శిక్ష లేదా జీవిత ఖైదు విధించే అవకాశాలున్నాయ

## వ్యూహాత్మక భాగస్వామ్యం

చారిత్రక ఒప్పందంతో భారత్, నార్వేకు అనేక ప్రయోజనాలున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత్`నార్వే మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కుదిరిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇస్రో`నార్వే స్పేస్ ఏజెన్సీ మధ్య ఒప్పందం కుదిరిందని, పరిశోధనల కోసం నార్వే సహాయం తీసుకుంటామని పేర్కొన్నారు. నార్వే సంస్థలు భారతదేశంలో గ్రీన్ ఎనర్జీ, షిప్పింగ్, బ్లూ ఎకానవిÖ, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని మోదీ ఆహ్వానించారు. అలాగే ఆర్కిటిక్ పరిశోధనలు, అంతరిక్ష రంగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెవిÖకండక్టర్లు, డిజిటల్ ఇన్నోవేషన్ వంటి రంగాల్లో కూడా భారత్`నార్వే కలిసి పనిచేయనున్నట్లు తెలిపారు.



## ప్రమాదాల నివారణలో 'గోల్డెన్ అవర్' కీలకం

వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్‌సైజ్‌లలో భాగంగా, హైదరాబాద్‌లోని నెa`లకెస్ రోడ్ హెచఎండీఏ గ్రౌండ్స్ వద్ద సోమవారం నిర్వహించిన మాక్ డ్రిల్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో విపత్తు నిర్వహణపై సవిÖక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వివిధ రాష్ట్రాలలో అమలు చేస్తున్న అత్యుత్తమ విధానాలకు అనుగుణంగా తెలంగాణలో విపత్తు నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని మంత్రి వెల్లడించారు. ప్రకృతి విపత్తులు, అగ్నిప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొవడానికి ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులో ఉన్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని, అత్యాధునిక పరికరాలను పరిశీలించి, వాటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను, ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సహకారంతో నిర్వహిస్తున్న ఈ మాక్ డ్రిల్ ద్వారా లభించే అనుభవాలతో అధికారులు విపత్తుల సమయంలో మరింత బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. వరదలు, అగ్నిప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వేగవంతమైన స్పందన, వివిధ శాఖల మధ్య సమన్వయం, ముందస్తు సన్నద్ధత ఎంతో కీలకమని ఆయన అన్నారు. a`రకృతి విపత్తులు సంభవించినప్పుడు మొదటి గంట ఎంతో కీలకమైనదని, దానిని 'గోa`డలెన్ అవర'గా పరిగణించాలని పేర్కొన్నారు. ఆ సమయంలో సిబ్బంది అంతా పూర్తి సమన్వయంతో పనిచేస్తూ, అందుబాటులో ఉన్న అత్యాధునిక ఎక్విప్‌మెంట్‌ను సరిగ్గా వినియోగించి ప్రజలకు తక్షణ సేవలు అందించాలన్నారు. అగ్నిప్రమాదాలు, వరదల సమయంలో అన్ని వ్యవస్థలు సకాలంలో స్పందించి ఆస్తి, ప్రాణ నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రమాదం జరిగిందనే కాల్ రాగానే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా సరైన సమయంలో, సరైన ప్రాంతానికి చేరుకుని బాధిత ప్రజలకు సకాలంలో వైద్య, రక్షణ సేవలు అందించడం అధికారుల బాధ్యత అని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. వరదలు, అగ్నిప్రమాదాలు, ఆకస్మిక ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వేగంగా సహాయక చర్యలు చేపట్టడం, అత్యవసర సేవలను సమన్వయం చేయడం కోసం ఇటువంటి మాక్ డ్రిల్‌లు ఎంతో ఉపయోగపడతాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గత చరిత్రను గుర్తుచేశారు. 1908లో సంభవించిన హైదరాబాద్ మహావరదలను, ఇటీవలి కాలంలో వచ్చిన గోదావరి?కృష్ణా నదుల వరదలను ప్రస్తావిస్తూ... విపత్తుల విషయంలో అప్రమత్తత లేకపోతే ఎంతటి ఘోర నష్టం జరుగుతుందో చరిత్ర చెబుతోందన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక పరికరాలు, శిక్షణ పొందిన రెస్క్యూ బృందాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. అడవుల్లో సంభవించే అగ్నిప్రమాదాలు పచ్చదనాన్ని నాశనం చేస్తుంటే, పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న అగ్నిప్రమాదాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా విపత్తుల సమయంలో చేపట్టిన రక్షణ చర్యలను అధ్యయనం చేస్తూ తెలంగాణలో అత్యుత్తమ విపత్తు నిర్వహణ వ్యవస్థను రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. మాక్ డ్రిల్‌లో భాగంగా గాలితో నింపే లైఫ్ బోట్లు, నీటిలో చిక్కుకున్న వారిని రక్షించే అత్యాధునిక సాంకేతిక పద్ధతులు, అత్యవసర తరలింపు చర్యలు, సమన్వయంతో కూడిన రెస్క్యూ ఆపరేషన్‌లను ప్రత్యేక బృందాలు ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపించాయి. అనంతరం మంత్రి నెక్లెస్ రోడ్ బోటింగ్ క్లబ్‌ను సందర్శించి అక్కడి రెస్క్యూ కార్యకలాపాలను స్వయంగా పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంత విస్తృత స్థాయిలో మాక్ ఎక్సర్‌సైజ్‌లు నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ ఎన్‌డీఆరఎఫ్, ఎస్‌డీఆరఎఫ్, విపత్తు నిర్వహణ శాఖ ,జిల్లా అధికారులను మంత్రి అభినందించారు. ఈ భారీ మాక్ డ్రిల్ కార్యక్రమంలో విపత్తు నిర్వహణ శాఖ కార్యదర్శి దాసరి హరిచందన, తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్, ఎన్‌డీఎంఏ లీడ్ కన్‌స్టలెంట్ మేజర్ జనరల్ (రిటైర్డ్) సుధీర్ బెల్ పాల్గొన్నారు. వీరితో పాటు పోలీస్, ◌్గaర్, ఎన్‌డీఆరఎఫ్, ఎస్‌డీఆరఎఫ్ , రెవెన్యూ, వైద్య ఆరోగ్య, జీహెచఎంసీ , హైడ్రా, పరిశ్రమలు, రవాణా, పశుసంవర్ధక, వెటర్నరీ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని మాక్ డ్రిల్‌ను విజయవంతం చేశారు.




## దేశంలో చమురు కొరత లేదు

### మరోమారు పుకార్లను ఖండించిన కేంద్రం

**న్యూఢిల్లీ, మే18:** భారత్‌లో కేవలం తొమ్మిదిన్నర రోజులకు సరిపడా చమురు నిల్వలు మాత్రమే ఉన్నాయంటూ వస్తున్న వార్తలను కేంద్ర ప్రభుత్వం ఖండించింది. దేశంలో చమురు కొరత అంటూ సోషల్ విÖడియాలో వైరల్ అవుతున్న వార్తలపై కేంద్రం స్పష్టతనిచ్చింది. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే కొందరు ఇలాంటి అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని, వీటిని ప్రజలెవరూ నమ్మవద్దని పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ (ఖఎః ఈజీఇబి అఠ।ఇ¡) విభాగం స్పష్టం చేసింది. అమెరికా మినహాయింపు గడువు ముగిసినప్పటికీ రష్యా నుంచి చమురు కొనుగోళ్లు కొనసాగుతాయని స్పష్టం చేసింది. 'రష్యా చమురుపై అమెరికా ఆంక్షల సమయంలో కూడా భారత్ అక్కడి నుంచి కొనుగోలు చేసింది. ఆంక్షలు సడలించినపుడూ కొనుగోళ్లు చేశాం. ఇకపై కూడా ఆ కొనుగోళ్లు కొనసాగుతాయి. చమురును ఏ దేశం నుంచి కొనాలనే నిర్ణయం పూర్తిగా మన వాణిజ్య ప్రయోజనాలపైనే ఆధారపడి ఉంటుంది. రష్యా చమురుపై అమెరికా ఆంక్షలు ఉన్నా, లేకపోయినా మన కొనుగోళ్లు కొనసాగుతాయి' అని పెట్రోలియం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ స్పష్టం చేశారు. సరఫరా లోటు లేకుండా దేశ అవసరాలను తీర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సుజాత శర్మ తెలిపార. ప్రస్తుతం దేశంలో ముడి చమురు కొరత లేదని స్పష్టం చేశారు. ఇరాన్‌తో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ రష్యా చమురుపై ఆమెరికా తాత్కాలికంగా ఆంక్షలు ఎత్తివేసిన సంగతి తెలిసిందే. ఆ గడువు మే 17వ తేదీతో ముగిసింది. ఈ నేపథ్యంలో రష్యా నుంచి చమురు సరఫరా ఆగిపోతుందనే ఆందోళనల నేపథ్యంలో కేంద్రం స్పష్టతనిచ్చింది.



## రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతి

**చావుబతుకుల్లో కొడుకు**

**జనగామ, మే18(క్విక్ టుడే న్యూస్):**
జనగామ జిల్లా రఘునాథపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ట్రాక్టర్ ఢీకొట్టడంతో తండ్రి అక్కడికక్కడే మరణించగా.. తీవ్రంగా గాయపడిన కొడుకు చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. కొమాళ్ల గ్రామానికి చెందిన అలావత్ బాలాజీ (49) తన కుమారుడు నరేశ్‌తో కలిసి సోమవారం ఉదయం టీవీఎస్ ఎక్సెల్‌పై రాఘవపురం బయల్దేరాడు. ఈ క్రమంలో హనుమకొండ`హైదరాబాద్ జాతీయ రహదారిపై వెనుక నుంచి వచ్చిన ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో బాలాజీ అక్కడికక్కడే మరణించాడు. నరేశ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఇది గమనించి స్థానికులు 108 సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడకు వచ్చిన సిబ్బంది నరేశ్‌ను చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## కన్యాశుల్కం తరహాలో వివాహం

**ఎదురు కట్నం ఇచ్చి యువతితో పెళ్లి**

**ఒక్కరోజులోనే జంప్ అయి.. ఫిర్యాదు చేసిన యువతి**

**జనగామ, మే18(క్విక్ టుడే న్యూస్):**
జనగామ జిల్లా బచ్చన్నపేటలో నాటి కన్యాశుల్కాన్ని తలపించే ఘటన చోటు చేసుకుంది.18 ఏళ్ల యువతికి 45 ఏళ్ల వ్యక్తితో సవతి తల్లి`తండ్రి వివాహం జరిపించిన ఘటన గ్రామంలో సంచలనం సృష్టించింది. బచ్చన్నపేటకు చెందిన బీఆరఎస్ నేత ప్రశాంత్ రెడ్డి ఇటీవల వార్డు మెంబర్‌గా ఎన్నికయ్యాడు. అదే గ్రామానికి చెందిన దంపతులకు రూ.20 లక్షల అప్పు ఇచ్చాడు ప్రశాంత్ రెడ్డి. అయితే అప్పు తిరిగి ఇవ్వకపోవడంతో వారి కూతురినిచ్చి పెళ్లి చేయాలని ఒత్తిడి చేశాడు. అవసరమైతే ఎదురుకట్నం ఇస్తానని ఆశ చూపి కొంత డబ్బు ముట్టజెప్పాడు. దీంతో సవతి తల్లి` తండ్రి కలిసి తమ 18 ఏళ్ల కుమార్తెను బలవంతంగా ఒప్పించి ప్రశాంత్ రెడ్డితో వివాహం జరిపించారు. అప్పటికే యువతి మరో యువకుడిని ప్రేమించింది. దీంతో పెళ్ళైన మరుసటి రోజే ప్రియుడితో యువతి పరారైంది. స్నేహితుల సహాయంతో ప్రశాంత్ రెడ్డి నుంచి తప్పించుకున్న యువతి.. హైదరాబాద్‌లో మహిళా కమిషన్‌ను ఆశ్రయించింది. ఈ ఘటనపై విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి మహిళా కమిషన్ ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

## భూ తగదాలతో అక్కను హత్య చేసిన తమ్ముడు

**సూర్యాపేట, మే18(క్విక్ టుడే న్యూస్):**
భూ తగాదాల కారణంగా తమ్ముడు తన అక్కపై కత్తితో దాడిచేసి హత్య చేశాడు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా ఆత్మకూరు (ఎస్) పోలీస్ స్టేషన్ పరిధి తుమ్మలపెన్‌పహాడ్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సురిగి సైదులుకు, అతడి సోదరి అంజమ్మకు మధ్య భూమి కోసం గొడవలు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి గతంలో ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇరువర్గాలను బైండోవర్ చేసి పోలీసులు హెచ్చరించారు. ఈ క్రమంలో ఆమెను అడ్డు తప్పిస్తే త్వరగా భూమిని సొంతం చేసుకోవచ్చని సైదులు భావించాడు. పనికి వెళ్తున్న అంజమ్మపై విచక్షణారహితంగా కత్తితో దాడి చేసి హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలిని పరిశీలించారు.

## సికింద్రాబాద్ మోండాలో దారుణం

**మద్యం మత్తులో స్నేహితుడి దారుణహత్య**

**హైదరాబాద్, మే18(క్విక్ టుడే న్యూస్):**
సికింద్రాబాద్ మోండా మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ హత్య జరిగింది. మద్యం మత్తులో తలెత్తిన చిన్నపాటి వివాదం ఒకరి ప్రాణం తీసే వరకు వెళ్లింది. తనతో పాటే కూర్చొని మద్యం సేవించిన స్నేహితుడినే ఓ వ్యక్తి దారుణంగా హతమార్చాడు. పోలీసుల కథనం ప్రకారం.. సికింద్రాబాద్‌లోని ఎన్.టి.పి.సి (ఔaTఖఅ) భవనంలోని ఐదవ అంతస్తులో ఈ ఘటన చోటుచేసుకుంది. నిన్న రాత్రి నర్సింహులు అనే వ్యక్తి, అతని స్నేహితుడు కలిసి అక్కడే మద్యం సేవించారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య ఒక విషయంలో తీవ్రమైన గొడవ మొదలైంది. మద్యం మత్తులో ఉన్న స్నేహితుడు అక్కడే ఉన్న మద్యం సీసాతో నర్సింహులుపై విచక్షణారహితంగా దాడి చేశాడు. తలకు బలంగా గాయం కావడంతో నర్సింహులు ఘటనా స్థలంలోనే రక్తపు మడుగులో కుప్పకూలి ప్రాణాలు విడిచాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న మోండా మార్కెట్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీమ్ సాయంతో ఆధారాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ దారుణానికి ఒడిగట్టిన నిందితుడిపై పోలీసులు కేసు నమోదు చేసి, విచారణ జరుపుతున్నారు.

## గద్వాలలో పట్టుచీరల దొంగల అరెస్ట్

**జోగులాంబ, మే18(క్విక్ టుడే న్యూస్):**
గద్వాల పట్టణం కిష్టారెడ్డి బంగ్లా వద్ద పట్టు చీరల దొంగల కలకలం రేపింది. ఎప్పుడూ ప్రజలతో రద్దీగా ఉండే కిష్టారెడ్డి బంగ్లా ప్రాంతంలోని ఓ పట్టు చీరల దుకాణంలోకి సోమవారం గుర్తుతెలియని వ్యక్తులు వెళ్లి కస్టమర్ల మాదిరిగా నటించారు. సిబ్బంది కళ్లుగప్పి విలువైన పట్టు చీరలను అపహరించిన అనంతరం, వారు ముందుగానే సిద్ధం చేసుకున్న ఒక ఆటోలో అక్కడి నుంచి వేగంగా పరారయ్యారు. గమనించిన స్థానిక వ్యాపారులు, ప్రజలు వెంటనే అప్రమత్తమై సదరు ఆటోను వెంబడించారు. కొంతదూరం వెళ్లిన తర్వాత ఆటోను అడ్డగించిన స్థానికులు అందులో ఉన్న ఆటో డ్రైవర్‌తో పాటు ఇద్దరు మహిళలను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. ఆటో డ్రైవర్‌తో పాటు ఇద్దరు మహిళలను పట్టణ ఎస్సై`2 జహంగీర్ వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి దర్యాప్తు చేస్తున్నారు. దొంగలు ఎక్కడి వారనేది విచారిస్తున్నారు.

## జడ్జి మాధవీదేవిపై తప్పుడు ప్రచారం

**వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు**

**హైదరాబాద్, మే18(క్విక్ టుడే న్యూస్):**
బండి సాయి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ నేపథ్యంలో న్యాయమÖర్తి జస్టిస్ టీ.మాధవీదేవిపై సోషల్‌విÖడియాలో తప్పుడు ప్రచారం చేసిన దామోదర్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. బండి సంజయ్ కొడుకుకు బెయిల్ ఇస్తే తన భర్తకు చైర్మన్ పదవి ఇస్తారని తప్పుడు ప్రచారం చేశాడు. అసత్య ఆరోపణలు చేసిన వారిపై హైకోర్టు రిజి స్ట్రార్ బి.ఎస్. చిరంజీవి చార్మినార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు దామెదర్‌ను అరెస్ట్ చేశారు. ఈ దుష్ప్రచారంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

# నక్సల్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణ

**కృషి చేసిన పోలీస్ అధికారులను సన్మానం**

**వారి కృషి అసామాన్యమని మంత్రి అమిత్ షా కితాబు**



**రాయ్‌పూర్, మే18:**
దేశాన్ని పట్టి పీడిస్తున్న వామపక్ష తీవ్రవాదానికి ముగింపు పలికి, నక్సలిజం రహిత సమాజాన్ని నిర్మించడమే కేంద్ర ప్రభుత్వ సంకల్పమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. ఛత్తీస్‌గడ్ లోని జగదల్పూర్ లో సోమవారం నాడు తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో మావోయిస్టుల నిర్మూలనకు కృషి చేసిన పోలీస్ అధికారులను ఆయన సన్మానించారు .తెలంగాణ రాష్ట్రంలో నక్సలిజాన్ని సమÖలంగా అణచివేసి, రాష్ట్రాన్ని నక్సల్స్ రహితంగా తీర్చిదిద్దడంలో ప్రతిభ కనబరిచిన తెలంగాణ పోలీస్ ఉన్నతాధికారులను సన్మానించారు. ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంను ప్రస్తావించారు. ఈ సందర్భంగా తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సివి ఆనంద్, రాష్ట్ర భద్రతా సలహాదారు,మాజీ డిజిపి బి.శివధర్ రెడ్డి, డీజీపీ ఆపరేషన్స్ (ఆక్టోపస్ / గ్రేహౌండ్స్) అనిల్ కుమార్, మల్కాజ్‌గిరి కమిషనర్ / మాజీ ఎసఐబీ ఐజీపీ సుమతితో పాటు ఆమె నేతృత్వంలోని ఎసఐబీ బృందాన్ని అమిత్ షా సత్కరించి, వారి విశేష సేవలను అభినందించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. జనవరి 2024లో ఒక అంతర్గత సమావేశంలో 31 మార్చి 2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టాలని తాము కాల పరిమితిని నిర్దేశిరచుకున్నట్లు వెల్లడించారు.మేం ఈ నిర్ణయం తీసుకున్నప్పుడు చాలామంది ప్రైవేట్ చర్చల్లో ఇది సాధ్యం కాదంటూ సందేహాలు వ్యక్తం చేశారు. కానీ మేం స్పష్టమైన ప్రణాళికతో, పక్కా వ్యూహంతో ముందుకు సాగాం. మా దంతేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ఈ రోజు బస్తర్ ప్రాంతాన్ని నక్సల్స్ రహితంగా ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందని అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్ ఇప్పుడు నక్సలిజం మహమ్మారి నుంచి విముక్తి పొందిందని, వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా సాగిన సుదీర్ఘ పోరాటంలో ఇదొక చారిత్రాత్మక మైలురాయి అని ఆయన కొనియాడారు. 1970వ దశకం నుంచి 31 మార్చి 2026 వరకు దాదాపు మÖడు తరాల పాటు దేశ ప్రజలు నక్సలిజం అనే ఒక పీడకలను చవిచూశారని అమిత్ షా ఆవేదన వ్యక్తం చేశారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర రక్తపాతం, అభివృద్ధి నిలిచిపోవడం, యువత భవిష్యత్తు అంధకారమవ్వడం వంటి పరిస్థితులు ఉండేవని గుర్తుచేశారు. నక్సలిజం నిర్మూలన పోరాటంలో దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలకు చెందిన జవాన్లు ప్రాణత్యాగం చేశారని, వారి బలిదానాల వల్లే నేడు ఈ విజయం సాధ్యమైందని హోం మంత్రి అన్నారు. క్సలిజం కేవలం ఒక ప్రాంతానికి పరిమితమైన సమస్య కాదని, తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌తో పాటు దేశవ్యాప్తంగా దీనిపై ఆందోళన ఉండేదన్నారు.క జీవిత కాలంలో సాధించలేమనుకున్న అసాధ్యమైన లక్ష్యాన్ని, భద్రతా దళాల సమన్వయం మరియు పట్టుదలతో సాకారం చేశామని అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, భద్రతా దళాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తొర్రూర్ లో చదరపు గజం రూ.45,500

**బహదూర్ పల్లిలో చదరపు గజం రూ. 40,500**

**రాజీవ్ స్వగృహ ఓపెన్ ప్లాట్ల విక్రయానికి మంచి స్పందన**

**సుమారు రూ.83 కోట్ల మేర ఆదాయం రాక**



**హైదరాబాద్, మే18(క్విక్ టుడే న్యూస్):**
రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న ఓపెన్ ప్లాట్ల కొనుగోలుకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నది. ఎటువంటి వివాదాలు లేని, అన్ని వసతులతో అభివృద్ధి చెంది మంచి డిమాండ్ తో ఫ్యూచర్ సిటీకి, అవుటర్ రింగ్ రోడ్ కు సవిÖపంలో రంగారెడ్డి, మేడ్చల్`మల్కాజిగిరి జిల్లాలలోని తొర్రూర్ (66 ప్లాట్లు), కుర్మల్ గుడ (11), బహదూర్ పల్లి (8) ప్రాంతాల్లో రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ కు చెందిన 85 ఓపెన్ ప్లాట్ల విక్రయానికి సోమవారం నాడు బహిరంగ వేలం నిర్వహించారు. పెద్ద అంబర్ పేట లోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్లో నిర్వహించిన బహిరంగ వేలంలో పాల్గొన్నబిడ్డర్లు చదరపు గజానికి నిర్దేశించిన దానికంటే అధిక మొత్తంతో ఈ ప్లాట్లను కొనుగోలు చేయడం విశేషం. ఈ ప్లాట్ల విక్రయం ద్వారా సుమారు రూ.83 కోట్ల మేర ఆదాయం వచ్చిందని రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి గౌతం తెలిపారు. తొర్రూల్ లే అవుట్ లో ప్లాట్ ను కొనుగోలు చేయడానికి బిడ్డర్లు పోటీలు పడుతూ గరిష్టంగా చదరపు గజం స్థలాన్ని రూ.45,500 (నలభైఐదు వేల అయిదు వందలు)కు వేలం పాటలో కొనుగోలు చేశారని ఎండి శ్రీ వి.పి.గౌతం తెలిపారు. ఓఆరఆర్, ఆదిభట్ల ఐటి క్యారిడార్ కు సవిÖపంలో ఉన్న తొర్రూర్ లో 200 `700 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న 66 ప్లాట్లకు (aఙ్గaనీబిబ) చదరపు గజానికి కనీస ధర 25 వేల రూపాయలుగా నిర్ధారించగా, సగటున రూ. 32,500 (ముప్పయి రెండు వేల అయిదు వందలు) ధర పలికిందన్నారు. తమకు నచ్చిన భూముల కోసం పోటీ పడుతూ బిడ్డర్లు ఒక దశలో ఎa`లాట్ ను దక్కించుకోడానికి దాదాపు ఇరవైసార్లు రేట్లు పెంచారంటే ఇక్కడి భూములకున్న డిమాండ్ అర్ధంచేసుకోవచ్చు. అదే విధంగా ఎయిర్ పోర్టు, ఆర్సీఐకి దగ్గర్లో ఉన్న కుర్మల్ గుడ లో 200 నుంచి 400 చదరపు గజాల విస్తీర్ణంలోని ఎa`లాట్లకు చదరపు గజం కనీస ధర 20 వేల రూపాయలుగా నిర్ణయించగా, గరిష్టంగా రూ.27,500 ధర పలికింది.అవుటర్ రింగ్ రోడ్ ను ఆనుకుని ఉన్న బహదూర్ పల్లి ప్రాంతంలో 200 నుంచి 1000 చదరపు గజాల విస్తీర్ణంలోని ఎa`లాట్లకు కూడా మంచి ధర పలికింది. ఇక్కడ చదరపు గజం కనీస ధర 27 వేల రూపాయలుగా నిర్ణయించగా, వేలం పాటలో గరిష్టంగా రూ.40,500 (నలభైవేలు ఐదు వందల) రూపాయల ధర పలికింది. వేలం పాటలో సగటున ఈ భూములకు గజం రూ.33,800కు కొనుగోలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పూర్తి పారదర్శకంగా నిర్వహించిన ఈ బహిరంగ వేలం విక్రయాల్లో పలు ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 150 మంది బిడ్డర్లు పాల్గొన్నారు.

## రోడ్లపై నమాజ్ చేస్తామంటే కుదరదు

**ముస్లింలకు సీఎం యోగీ ఆదిత్యానాథ్ హెచ్చరిక**



**లక్నో, మే18:**
ఇకపై రోడ్లపై నమాజ్ చేయడం ఉదరదని యÖపి ప్రభుత్వం హెచ్చరించింది. రోడ్లపై నమాజ్ చేసే ముస్లింలకు ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కీలక హెచ్చరికలు చేశారు. రోడ్లపై నమాజ్ చేయకుండా సంయమనం పాటించాలని, చట్టం అందరికీ సమానమేని అన్నారు. లఖ్‌నవూలో సోమవారంనాడు జరిగిన ఒక కార్యక్రమంలో పేర్కొన్నారు. 'రోడ్లున్నవి ప్రజల రాకపోకల కోసం. వారికి అసౌకర్యం కలిగిస్తే ఊరుకోం. ముస్లింలు జనాభాను నియంత్రించుకోవాలి' అని అన్నారు. 'ఉత్తర్‌ప్రదేశ్‌లోని రోడ్లపై నమాజ్‌లు చేయరా అని తరచూ కొందరు నన్ను అడుగుతుంటారు. అలాంటివి ఇక్కడుండవని చెబుతుంటాను. కావాలంటే వెళ్లి చూసుకోమంటాను. రోడ్లున్నవి ప్రజా రవాణా కోసం. ఎవరైనా రోడ్ల కూడళ్ల వద్దకు వచ్చి ట్రాఫిక్‌ను దిగ్బంధించవచ్చా? ప్రజారవాణాకు అంతరాయం కలిగించే హక్కు వారికి ఎవరిచ్చారు?. మరికొందరు అడుగుతుంటారు. తాము ఎక్కువ మంది ఉన్నప్పుడు ఇలా నమాజ్ చేయకుండా ఉండటం సాధ్యం కాదు కదా అంటారు. దానికి మా సమాధానం ఒక్కటే. మసీదుల్లో షిఫ్టుల ప్రకారం నమాజ్ చేసుకోండి. ఇంట్లో జాగా లేకుంటే దానికి తగ్గట్టుగా జనాభా ఉండేలా చూసుకోండి. జనాభాను పెంచుకోకండి. చట్టం అందరికీ సమానమే. ప్రభుత్వ నిబంధనలు కూడా చట్టంతో సమానం' అని యోగి వ్యాఖ్యానించారు. ఇందుకు సంబంధించిన వీడియోను సామాజిక మాధ్యమం 'ఎక్స'లో ఆయన పోస్ట్ చేశారు. ఇటీవల పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కూడా యోగి ఆదిత్యనాథ్ ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. రోడ్లపై నమాజ్‌లను మమతా బెనర్జి సారథ్యంలోని టీఎంసీ ప్రభుత్వం అనుమతించ డాన్ని తప్పుపట్టారు. ఆయన వ్యాఖ్యలను టీఎంసీ తోసిపుచ్చింది. మైనారిటీలను యోగి ఆదిత్యనాథ్ బెదిరిస్తున్నారంటూ వ్యాఖ్యానించింది. ఇకపోతే కోర్టు కూడా గతంలో ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. రోడ్లపై నమాజుతో ప్రజలకు ఇబ్బంది క లిగించవద్దని హెచ్చరించింది.

## కేరళంలోనూ మహిళలకు ఉచిత బస్సు

**సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక విభాగం**

**ఆశావర్కర్ల గౌరవ వేతనం 3వేలకు పెంపు**

**కేరళం సీఎం సతీశన్ కీలక నిర్ణయాలు**



**తిరువనంతపురం, మే18:**
కేరళలోనూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. కేరళం ముఖ్యమంత్రిగా సోమవారంనాడు ప్రమాణస్వీకారం చేసిన వీడి సతీశన్ తొలి క్యాబినెట్ సమావేశంలోనే కీలక సంక్షేమ, పాలనా సంబంధిత నిర్ణయాలను ప్రకటించారు. జూన్ 15వ తేదీ నుంచి మహిళలకు కేఎసఆర్‌టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్టు ప్రకటించారు. ఉద్యోగాలు చేసే మహిళలు, విద్యార్థినులు, రోజువారీ ప్రయాణికులపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయనున్నట్టు కూడా ప్రకటించారు. వృద్ధతరం పెరుగుతుండటం, వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. సీనియర్ సిటిజన్ల హెల్త్‌కేర్, సామాజిక భద్రత, పునరావాసం, సంక్షేమ పథకాలను ఈ ప్రత్యేక శాఖ సమన్వయం చేస్తుందని చెప్పారు. ఆశావర్కర్ల గౌరవ వేతనాన్ని రూ.3,000కు పెంచుతున్నట్టు కూడా ముఖ్యమంత్రి సతీశన్ ప్రకటించారు. కేరళం హెల్త్‌కేర్ సిస్టంలో ఆశా వర్కర్లు చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. వర్కర్లు, హెల్పర్లకు రూ.1,000 చొప్పున వేతనం పెంచుతున్నామని, పాఠశాలల్లో వంటపనులు చేస్తున్న వారు, సహాయక సిబ్బంది, ప్రీ`ప్రైమరీ టీచర్లకు అదనంగా రూ.1,000 వేతనం పెంచుతున్నామని చెప్పారు. 2023 నవ కేరళం యాత్ర సందర్భంగా యువజన కాంగ్రెస్ నేతలపై జరిగిన దాడులపై ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటు చేస్తున్నట్టు సీఎం సతీశన్ ప్రకటించారు. ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజల నమ్మకాన్ని పునరుద్ధించేందుకు, జవాబు దారీతనాన్ని పాదుకొలిపేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రాన్ని త్వరలోనే విడుదల చేస్తామని, రుణాలు, వ్యయం, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై పారదర్శకతకు కట్టుబడి ఉంటామని తెలిపారు.

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

EDITORIAL

ఎడిటోరియల్

QUICK TODAY

quicktodaynews.com



# సంపాదకీయం

## సంక్షోభానికి మరోమారు రంకెలు వేస్తున్న ట్రంప్!

ప్రపంచంలో ఎప్పుడూ ఏదో ఓ సంక్షోభం వస్తూనే ఉంటుంది. ఇరాన్ సంక్షోభం ఇంకా ముగియలేదు. ట్రంప్ మరోమారు రంకెలు వేస్తున్నారు. బాంబులు వేస్తామని బెదిరిస్తున్నారు. ఇదే జరిగితే మరింత ఆర్థిక సంక్షోభం తప్పేలా లేదు. ఈ సంక్షోభాలకు భయపడి సంసారం చేద్దామ లేక ఇల్లు చక్కబెట్టుకుందామా అన్నది పాలకులు ఆలోచన చేయాలి. ముఖ్యంగా ప్రధాని మోడీ ఆర్థిక చర్యలు దిద్దుబాటు లాగా లేవు. కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన వేళ కేవలం కాన్వాయ్‌లో కార్లు తగ్గించడంతో సరిపెట్టేస్తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్త చిన్నాభిన్నం అవుతోంది. ప్రజల్లో కొనుగోలు శక్తి తగ్గుతోంది. సంక్షేమ పథకాల పేరిట ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయి. వేలకోట్లు వడ్డీలు కట్టడానికే వెచ్చిస్తున్నాయి. ఇందులో తెలుగు రాష్ట్ర╿లు ముందు న్నాయి. అప్పులు చేసి మరీ పథకాలు అమలు చేస్తున్నారు. ఇంట్లోకి వెళ్లి వండిపె ట్టడమే తరువాయి అన్నట్లుగా పథకాలను వండి వారుస్తున్నారు. దీంతో ప్రభుత్వాన్ని నడపడానికి నిత్యం అప్పులు చేయడం, ఉన్న భూములను అమ్మేయడం అలవాటు చేసుకున్నారు. ఓట్ల కోసం నానాగడ్డి కరుస్తారన డానికి ఈ పథకాలే నిదర్శనం. ఇకపోతే పొదుపు విషయంలో ప్రజాప్రతి నిధులకు లెక్కేలేదు. గతంలో మంత్రులు, ముఖ్యమంత్రులు సాధారణ ప్రజల్లాగా విమానాల్లో వెళ్లేవారు. ఇప్పుడు ఏకంగా ప్రత్యేక విమానాలను వాడుతున్నారు. హెలికాప్టర్లకు కొదవే లేదు. మంత్రులు, ఇతర ప్రముఖులు కూడా చీటికీ మాటికీ ప్రత్యేక విమానాలు, హెలికాప్టర్లు వాడుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అత్యవసరంగా వెళ్లడానికి వేరు. కానీ ప్రతి కార్యక్రమం కోసం విమానాలు, హెలికాప్టర్లు విచ్చలవిడిగా వాడేస్తున్నారు. చంద్రబాబు అయితే స్వచ్ఛాంధ్ర, పెన్షన్ల పంపిణీకి చేస్తున్న ఆర్భాటం అంతాఇంతాకాదు. వీటికి వెళ్లకుండా కార్యక్రమాలను నడిపించేవచ్చు. కానీ ఆయన నిత్యం ఏదో ఒక కార్యక్రమంతో ప్రజల్లో ఉండడం కోసం నానా తంటాలు పడుతుంటారు. ముందుగా ఏర్పాటు చేసుకున్న కార్యక్ర మాలకు ప్రత్యేక విమానాల అవసరం ఏమిటన్నది బాబు చెప్పాలి. అంతెందుకూ, ఇదివరకు మంత్రులు రైళ్లలో ప్రయాణించేవారు. ఇప్పుడు ఎంతమంది రైలెక్కుతున్నారన్నది తెలియదు. అయితే విమానం లేదా భారీ కాన్వాయ్‌లు వేసుకొని ఊరేగుతున్నారు. మంత్రులు, అధికారులు వారాంతం వచ్చిందంటే చాలు హైదరాబాద్‌లో వాలిపో తున్నారు. ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి కోసం అమరావతి, హైదరాబాద్, బెంగళూరులో ప్రత్యేకంగా భద్రతా సిబ్బంది ఉంటున్నారు. ఇలా చెప్పుకొంటూ పోతే ప్రభుత్వాలలో దుబారాకు అంతే ఉండదు. ఒకప్పుడు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రుల కాన్వాయ్‌లలో ఇన్ని వాహనాలు ఉండేవి కావు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి సైతం మÖడు వాహనాలే వినియోగించేవారు. వారి భద్రతను నలుగురైదుగురు సిబ్బంది మాత్రమే చూసేవారు. ఇప్పుడు పదుల సంఖ్యలో వాహనాలను కాన్వాయ్‌లో చేర్చారు. ముఖ్యమంత్రుల బహిరంగ సభలు, సమావేశాలకు వందలమంది పోలీసులను నియమి స్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్ల ప్రభావం అధికంగా ఉన్నప్పుడు మంత్రులు, ముఖ్యమంత్రులకు అదనపు భద్రత అవసర మయ్యేది. ఇప్పుడు నక్సలైట్లు దాదాపుగా అంతరించిపోయారని కేంద్రమే ప్రకటించింది. అయినా భద్రతను కుదించడం లేదు. ఈ విషయంలో చంద్రబాబు ఆదర్శమని చెప్పాల్సిందే. హంగూ ఆర్భాటంలో ఆయన ముందుంటారు. ఆయిల్ సంక్షోభంతో ప్రధాని మోదీ పిలుపుతో దేశవ్యాప్తంగా ముఖ్యమంత్రులు తాము వినియోగించే వాహనాల సంఖ్యను తగ్గించుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఓ అడుగు ముందుకేసి మరింత జాగ్రత్తలు చేపట్టారు. మహానాడును సైతం వర్చువల్‌గా నిర్వహించాలని నిర్ణయించారు. ఏకంగా మంత్రివర్గ సమావేశంలోనే పొదుపు చర్యలపై చర్చలు జరిపారు. అయితే తమ కార్యక్రమాల్లో పొదుపు పాటించి, దుబారా ఖర్చులు తగ్గించుకోగలిగితే మంచిదే. కానీ తెలుగు రాష్టాల ప్రభుత్వాలలో దుబారా సర్వసాధారణం అయింది. ముఖ్యమంత్రులు పాల్గొనే కార్యక్రమాలకు హంగూ ఆర్భాటం పెరిగింది. దుబారా అని ఆలోచించకుండా మన సొమ్ము కాదు కదా అని మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేస్తుంటారు. ఖర్చుల నియంత్రణ, పొదుపు అనేది ప్రజలకు ఆదర్శంగా ఉండాలన్నది కనిపించడం లేదు. మితిమి Öరిన ఖర్చులతో రాష్టాలను అప్పుల ఊబిలోకి నెట్టేసారు. జగన్ ఉండగా అంతకు మించి అన్నట్లుగా డబ్బులను మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేశారు. విశాఖలో అత్యాధునిక గెస్ట్ హౌజ్‌లు కట్టుకున్నారు. ఇప్పటికీ ఎక్కడికి వెళ్లినా మందీ మార్బలంతో పాటు, భారీ కాన్వాయ్‌లతో వెళుతుంటారు. ఇలా అప్పులు కావడానికి పాలకులు తీరు కారణం. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగినా సంక్షేమ పథకాలతో వారిని నిర్వీర్యులను చేస్తున్నారు. రూపాయికే కిలో బియ్యం, ఉచిత సిలిండర్, ఉచిత కరెంట్, ఉచితంగా చీరలువంటి సంక్షేమ పథకాల అవసరమా అని ఆలోచించడం లేదు. ఉత్పాదక సాధించి, ప్రజలను స్వయం సమృద్ధి వైపు నడిపించాల్సింది పోయి అనుత్పాదక వ్యయం వైపు దేశంతో పాటు ప్రజలను మళ్లించడం ఏ తరహా అభివృద్ధి అన్నది పాలకులు చెప్పాలి. ప్రభుత్వాలు లక్షల కోట్ల అప్పులు చేస్తూ సంక్షేమ పథకాలు అమలు చేయడం ఎందుకో ప్రజలకు జవాబు ఇవ్వాలి. బడా పారిశ్రామికవేత్తలు అప్పులు ఎగవేస్తున్నా ఎందుకు చోద్యం చూస్తున్నారో చెప్పాలి. ఇవన్నీ సవరించుకో నంతవరకు దేశంలో అప్పు లవిÖద ఆధారపడాల్సిందే. పాలకుల తీరు మారాలి. ప్రజలతీరూ మారాలి. కాన్వాయ్‌లలో కార్లు తగ్గించడం కాదు అని గుర్తించాలి. అప్పలుఉ చేయడం, దేశాన్ని అధోగతి పాలు చేయకుండా పాలన చేయడం అలవాటు చేసుకుంటే మంచిది.

# మత ఆధారిత సంక్షేమ పథకాలు రద్దు

### బెంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం

### ఇమామ్‌లు, పూజారులకు గౌరవ వేతనం రద్దు

### అన్నపూర్ణ పథకం కింద అర్హులైన మహిళలకు రూ.3వేల సాయం



**కోల్‌కతా, మే18:**
సువేందు అధికారి నేతృత్వంలోని వెస్ట్ బెంగాల్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మత ఆధారిత సంక్షేమ పథకాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. సోమవారం సీఎం సువేందు అధికారి అధ్యక్షతన బెంగాల్ కేబినెట్ భేటీ జరిగింది. ఈ సమావేశంలో మత ఆధారిత సంక్షేమ పథకాలను నిలి పివేయాలని మంత్రి మండలి నిర్ణయించింది. 2026, జూన్ నుంచి ఈ పథకాలు నిలిపివేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. సంక్షేమ కార్యక్రమాలకు మతం రంగు పులమ కూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. బెంగాల్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలోని గత టీఎంసీ సర్కార్ ఇమామ్‌లు, ముఅజ్జిన్‌లు, ఆలయ పూజారులకు నెలవారీ గౌరవ వేతనాన్ని అందించిన విషయం తెలిసిందే. పశ్చిమ బెంగాల్ వ్యాప్తంగా ఉన్న ఇమామ్‌లకు ప్రభుత్వం నెలవారీ గౌరవ వేతనాన్ని అందించింది. ఈ పథకం కింద ఆర్థికంగా బలహీన వర్గాల నుంచి వచ్చిన ఇమామ్‌లు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం అందజేసేవారు. అలాగే, మసీదులలో భక్తులను ప్రార్థనకు పిలిచే ముఅజ్జిన్‌లకు కూడా ఇదే విధమైన ఆర్థిక సహాయ అందించారు. ఈ రెండు పథకాలకు నిధులను మైనారిటీ సంక్షేమ శాఖ నుంచి ఇచ్చేవారు. పంపిణీ చేశారు. ఇమామ్‌ల మాదిరిగానే హిందూ పూజారులు లేదా పురోహితుల కూడా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించింది. ఈ పథకం కింద ప్రభుత్వ రికార్డుల్లో నమోదైన పురోహితులు నెలకు రూ.2 వేల గౌరవ వేతనాన్ని అందుకున్నారు. ఇటీవల జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ఘోర పరాజయం పాలైంది. దీంతో బెంగాల్ తొలి బీజేపీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన సువేందు అధికారి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే గత టీఎంసీ సర్కార్ అమలు చేసిన మత ఆధారిత సంక్షేమ పథకాలను సువేందు అధికారి రద్దు చేశారు. ఇకపోతే బీజేపీ ప్రభుత్వం పలు ఇతర సంక్షేమ పథకాల అమలుకు సిద్ధమవుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన హావిÖల అమలుపై నిర్ణయం తీసుకుంది.క్యాబినెట్ భేటీలో ప్రధానంగా ఐదు కీలక అంశాలపై చర్చ జరిపి, ఆమోదం తెలిపారు. జూన్ 1వ తేదీ నుంచి 'అన్నపూర్ణ' పథకం అమలుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ పథకం కింద అర్హులైన మహిళలకు నెలకు రూ.3,000 ఆర్థిక సాయం అందిస్తారు. అలాగే, ప్రభుత్వ బస్సుల్లో మహిళలకు జూన్ 1వ తేదీ నుంచి ఉచిత ప్రయాణం కల్పిస్తారు. ఇక, ప్రభుత్వ ఉద్యోగుల కోసం 7వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇక ఆరోగ్య రంగంలో కూడా పెద్ద మార్పులు తీసుకురానున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు ప్రారంభించారు. పీఎం విశ్వకర్మ, పీఎమ్ ఫసల్ బీమా యోజన, పీఎం శ్రీస్కూల్స్ వంటి కేంద్ర పథకాలను కూడా పూర్తి స్థాయిలో అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కాగా, ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షేమ పథకాలను ఒక్కసారిగా రద్దు చేయబోమని సీఎం సువేందు అధికారి ఈ సమావేశంలో స్పష్టం చేసినట్లు సమాచారం.

# న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో ఏపీ అగ్రగామి

### న్యూక్లియర్ ఎనర్జీ పరిశ్రమ కొత్త దశ

### యూఎస్`ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ ఫోరంలో లోకేశ్




**న్యూఢిల్లీ, మే18:**
ఏపీని భవిష్యత్తు న్యూక్లియర్ ఆర్థికవ్య వస్థలో నమ్మకమైన గ్లోబల్ భాగస్వామిగా నిలబెట్టడం తమ ధ్యేయమని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. ప్రపంచ న్యూక్లియర్ ఎనర్జీ పరిశ్రమ కొత్త దశలోకి ప్రవేశిస్తు న్ననేపథ్యంలో ఇది కీలకంగా మారగ లదని పేర్కొన్నారు. న్యూక్లియర్ ఎనర్జీ ఇనిస్టిట్యూట్, యÖఎస్`ఇండియా ╿స్టాటజిక్ పార్టనర్ షిప్ ఫోరం సంయుక్తంగా యÖఎస్ ఎగ్జిక్యూటివ్ న్యూక్లియర్ మిషన్ టు ఇండియా పేరిట యÖఎస్ న్యూక్లియర్ ప్రతినిధులతో సోమవారం ఢిల్లీలో నిర్వహించిన సదస్సుకు మంత్రి నారా లోకేశ్ అతిథిగా హాజరై ప్రసంగించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ ఎకోసిస్టమ్ ఉందని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అమలు చేస్తున్నామని అన్నారు. పారిశ్రామికీకరణలో వేగం, అమలు అత్యంత ముఖ్యమని చెప్పుకొచ్చారు. ఇందులో న్యూక్లియర్ ఎకోసిస్టమ్ ప్రముఖ పాత్ర వహించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వెల్లడించారు. స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లు, తదుపరితరం రియాక్టర్ సిస్టమ్స్ వంటి ఆధునిక న్యూక్లియర్ సాంకేతికతలు, మాడ్యులర్ తయారీ, సప్లయ్ చైన్ పంపిణీ, స్కేలబుల్ వినియోగం నమÖనాలకి విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి లోకేశ్ వివరించారు. భారత్‌లో ఇంజనీరింగ్ ప్రతిభ, తయారీరంగంలో విస్తృతి, ఖర్చు విషయంలో పోటీతత్వం ఉన్నాయని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్టాలు పారిశ్రామిక ఇన్‌ఫ్రా, పోర్ట్స్, లాజిస్టిక్స్ కనెక్టివిటీ, అమలు సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఇది భారతదేశానికి, ఆంధ్రప్రదేశ్‌కు ఒక చరిత్రాత్మక అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపారు. ఏపీకి అనేక అదనపు ప్రయోజనాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. తమకు సువిశాలమైన తీరప్రాంతం, శక్తివంతమైన పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట╿క్చర్, విస్తతమైన పారిశ్రామిక కారిడార్లు, ప్రతిష్ఠాత్మకమైన పవర్ ఇన్‌ఫ్రాస్ట╿క్చర్ ఉందని చెప్పుకొచ్చారు. పర్యావరణ వ్యవస్థ ఆలోచనా విధానం ముఖ్యమని అన్నారు. సాంకేతిక సహకారాలు, తయారీ భాగస్వామ్యాలు, సపై్ల చైన్ అభివృద్ధి, ఇంజనీరింగ్ ఎకోసిస్టమ్స్, రీసెర్చ్ భాగస్వామ్యాలు, స్కిల్లింగ్, వర్క్‌ఫోర్స్ అభివృద్ధి, పారిశ్రామిక ప్రమాణాలు, భవిష్యత్తు సాంకేతికల అమలుకు విశ్వసనీయ గ్లోబల్ భాగస్వాములతో పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి యÖఎస్ ? ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ ఫోరం మేనేజింగ్ డైరెక్టర్ నివేదిత మెహ్రా స్వాగతం పలుకగా, న్యూక్లియర్ ఎనర్జీ ఇన్‌స్టిట్యూట్ ప్రెసిడెంట్, సీఈవో మారియా కోర్స్నిక్ హాజరయ్యారు.

# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

### ట్రక్కును ఢీకొన్న కంటెయినర్.. 10మంది మృతి



**ముంబై, మే18:**
మహారాష్ట్రలోని పాల్‌ఘర్ జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. పెళ్లిఒ బృందందతో వెళుతున్న ట్రక్కును కంటెయినర్ ఢీకొనడంతో పదిమంది దుర్మరణం చెందారు. ముంబై` అహ్మదాబాద్ జాతీయ రహదారిపై జరిగిన ఈ ప్రమాదంలో 10 మందికిపైగా మృతిచెందగా, మరో 25 మందికి పైగా గాయపడ్డారు. సమాచారం అందగానే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెళ్లి బృందంతో వెళ్తున్న ట్రక్కును వేగంగా వచ్చిన కంటైనర్ ఢీకొట్టింది. కంటైనర్ ఢీకొన్న తీవ్రతకు వాహనం పూర్తిగా దెబ్బతింది. ఘటనాస్థలిలోనే పదిమందికి పైగా మృతిచెందారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని సవిÖప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదంతో హైవేపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగగా, పోలీసులు వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ విషాద ఘటనతో పెళ్లి ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది.




# చెట్లను నరకొద్దు

### కేబీఆర్ పార్క్ చుట్టూ చెట్ల నరికివేతపై సుప్రీం కోర్టు స్టే

### సుప్రీం ఆదేశాలతో నిలిచిపోనున్నఫ్లై ఓవర్ నిర్మాణాలు

**న్యూఢిల్లీ, మే18**
కేబీఆర్ పార్క్ పరిసరాల్లో చెట్ల నరికివేతపై సుప్రీం కోర్టు స్టే విధించింది. ఎకో సెన్సిటివ్ జోన్ లోపల చెట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ నరకరాదని ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లై ఓవర్ నిర్మాణాన్ని తెలంగాణ ప్రభుత్వం చేపట్టగా.. చెట్ల నరికివేతపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. సోమవారం జస్టిస్ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం ముందు ఈ పిటిషన్‌పై విచారణ జరిగింది. పర్యావరణ ప్రేమికుల తరపున సీనియర్ కౌన్సిల్ కె. వివేక్ రెడ్డి బలమైన వాదనలు వినిపించారు. చెట్ల నరికివేత వల్ల వస్తున్న పర్యావరణ నష్టాన్ని వివరించి, ప్రభుత్వ నిర్మాణ పనులపై స్టే విధించాలని కోర్టును కోరారు. దీంతో చెట్ల నరికివేతపై స్టే ఇచ్చిన సుప్రీంకోర్టు.. తదుపరి విచారణను జులై 27కు వాయిదా వేసింది. సుప్రీంకోర్టు స్టే ఆదేశాలతో ఎసఆర్‌డీపీ పనులు తాత్కాలికంగా నిలిచిపోనున్నాయి. ప్రధానంగా కేబీఆర్ జంక్షన్ పరిసరాల్లో ఫ్లై ఓవర్ల నిర్మాణానికి భారీ ఆటంకం ఏర్పడింది.

## పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాలి

**సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జాయ మల్లేష్ కురుమ**



**జనగామ, మే 18 (క్విక్ టుడే న్యూస్):** పెట్రోల్, డీజిల్, సిఎన్జి, వాణిజ్య ఎల్పిజీ గ్యాస్ ధరల పెంపు నిర్ణయాన్ని వెంటనే ఉప సంహరించుకోవాలని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జాయ మల్లేష్ కురుమ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ధరలను నిరంతరం పెంచుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మరోసారి ప్రజా వ్యతిరేక విధానాలను బహిర్గతం చేసిందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం లో కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలను కేవలం పన్నులు చెల్లించే ప్రయత్నాలుగా మాత్రమే చూస్తుంది విమర్శించారు. పెట్రోల్, డీజిల్, సిఎన్ జి, వాణిజ్య ఎల్పీజీ ధరల పెంపు వల్ల మధ్యతరగతి కుటుంబాలు, చిన్న వ్యాపారులు, రవాణా కార్మికులు, రైతులు, దినసరి కూలీలు వివరంగా నష్ట పోతున్నారని తెలిపారు, రవాణా ఖర్చులు పెరగడం వల్ల ప్రతి నిత్యవసరల వస్తువులు ధర స్వయంచాలకంగా పెరిగి ద్రవ్యోల్బణం మరింత అధికమవు తుందన్నారు. ప్రజల ప్రయోజనాల కంటే ఆదాయం వసూళ్లు, ఎన్నికల రాజకీయాల పైనే బిజెపి ప్రభుత్వం దృష్టి పెట్టిందని విమర్శించారు. ఈ వైఫల్యానికి పెట్రోలియం మంత్రి వెంటనే బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## పాలకుర్తిలో 20న మెడికల్ షాపుల స్వచ్ఛంద బంద్

**ప్రజారోగ్య పరిరక్షణకై పాలకుర్తిలో మెడికల్ షాపుల బంద్**

**ఆన్‌లైన్ మందుల ముప్పుపై కెమిస్ట్‌ల ఆవేదన..**

**ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడకూడదు"**

**ప్రజారోగ్య భద్రతే లక్ష్యం.. పాలకుర్తి మెడికల్ షాపుల స్వచ్ఛంద బంద్**







**పాలకుర్తి మే 18 (క్విక్ టు డే న్యూస్ ):** పాలకుర్తి మండలంలో ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ దేశవ్యాప్త పిలుపు మేరకు ఈ నెల 20-05-2026 తేదీన మండలంలోని అన్ని మెడికల్ షాపులు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించనున్నట్లు పాలకుర్తి మండల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.ఈ బంద్‌కు సంబంధించి సంఘం ప్రతినిధులు పాలకుర్తి సబ్ ఇన్‌స్పెక్టర్ కి, మండల రెవెన్యూ అధికారిణి కి వినతిపత్రం అందజేశారు.దేశవ్యాప్తంగా మెడికల్ రంగం ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యల పరిష్కారం కోసం ఈ బంద్ చేపడుతున్నట్లు సంఘం నాయకులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్న అనియంత్రిత మందుల విక్రయాలను కట్టడి చేయాలని, కార్పొరేట్ సంస్థలు ఇస్తున్న అధిక డిస్కౌంట్ల కారణంగా చిన్న మెడికల్ షాపులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నివారించాలని, నకిలీ, నాణ్యతలేని మందుల విక్రయాలను పూర్తిగా అరికట్టాలని, ఫార్మసీ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం ఆన్‌లైన్ మెడిసిన్ విక్రయాల వల్ల గ్రామీణ చిన్న పట్టణ ప్రాంతాల్లోని అనేక మెడికల్ షాపులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యుల సలహా లేకుండా మందులు ఆర్డర్ చేయడం ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని తెలిపారు. అలాగే అర్హత కలిగిన ఫార్మసిస్టుల పర్యవేక్షణ లేకుండా మందులను ఆన్‌లైన్ ద్వారా పంపిణీ చేయడం ప్రజారోగ్యానికి హానికరమేకాక చట్టవిరుద్ధమైన వ్యవస్థగా పరిగణించబడుతుందని పేర్కొన్నారు. దీనివల్ల నకిలీ, గడువు ముగిసిన తప్పు మందులు ప్రజలకు చేరే ప్రమాదం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజల ఆరోగ్య రక్షణ, చిన్న వ్యాపారుల సంక్షేమం, ఫార్మసీ వ్యవస్థ పరిరక్షణ కోసమే ఈ బంద్ నిర్వహిస్తున్నామని సంఘం నాయకులు తెలిపారు.అత్యవసర అవసరాల కొరకు పబ్బా సంతోష్ (9390143842), చిదురాల మహేందర్ (9603004371) ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు పబ్బా సంతోష్, కార్యదర్శి చిదురాల మహేందర్, జిల్లా నాయకులు బిట్ల రామ్ ప్రభాకర్, గౌరవ అధ్యక్షులు సుతారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నవ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే వీరేశం



**నార్కెట్ పల్లి,మే18(క్విక్ టుడే న్యూస్ ):** అమెరికాలో రోడ్డు ప్రమాదంలో, చెర్వుగట్టుకు చెందిన నవ్య మృతి చెందగా.. ఆమె కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నార్కెట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామానికి చెందిన గడుసు నవ్య గారు అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం సోమవారం నాడు పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవ్య మృతి ఎంతో బాధాకరమని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కుటుంబానికిఅండగా ఉంటామని పేర్కొన్నారు

## లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 ఎఫ్ ఆధ్వర్యంలో

**జనగామ నందు పీఎస్టీ స్కూలింగ్ నిర్వహణ**








**జనగామ, మే 18 (క్విక్ టుడే న్యూస్):** లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఎఫ్ ఆధ్వర్యంలో కాజీపేట రీజియన్--4 మరియు జనగామ రీజియన్--6 సంయుక్తంగా "సేవా నైపుణ్యం పేరుతో ప్రతిష్టాత్మక పీఎస్టీ స్కూలింగ్ కార్యక్రమాన్ని ఈ నెల 17వ తేదీన జనగామ సిద్ధిపేట రోడ్డులోని వికాస్ ఫార్మసీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్టిపుల్ కౌన్సిల్ ఛైర్మన్ లయన్ ఎ. అమర్‌నాథ్ రావు ముఖ్య అతిథిగా హాజరై సేవా కార్యక్రమాలలో నాయకత్వ నైపుణ్యం, సమాజ సేవలో లయన్స్ క్లబ్ పాత్రపై ప్రసంగించారు. జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ కె. చంద్రశేఖర్ ఆర్య విశిష్ట అతిథిగా పాల్గొని క్లబ్ అభివృద్ధి, సేవా కార్యక్రమాల విస్తరణ, సమర్థవంతమైన నాయకత్వంపై మార్గదర్శనం చేశారు. జిల్లా గవర్నర్ ఎలెక్ట్ లయన్ ఎన్. సుధాకర్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించి రాబోయే సంవత్సర లక్ష్యాలు, విజన్ మరియు సేవా ప్రణాళికలను వివరించారు.ఈ కార్యక్రమాని కి రీజియన్ చైర్మన్లు లయన్ డీటి వెంకట సుబ్బయ్య (కాజీపేట రీజియన్--4), లయన్ డాక్టర్ జైనా రమేష్ ఎంజేఎఫ్ (జనగామ రీజియన్--6) అధ్యక్షత వహించారు. అలాగే ఎఫ్‌వీడీజీ ఎలెక్ట్ లయన్ పుట్ట హరికిషన్ రెడ్డి, ఎస్‌వీడీజీ ఎలెక్ట్ లయన్ రేవూరి రమణా రెడ్డి, జిల్లా చీఫ్ అడ్వైజర్ ముచ్చ రాజిరెడ్డి , డిస్ట్రిక్ట్ గాట్ అడ్వైజర్ కన్నా పరశురాములు, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, రీజియన్ అడ్వైజర్లు, జోన్ చైర్మన్లు, వివిధ లయన్స్ క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు మరియు సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.పీఎస్టీ స్కూలింగ్‌లో భాగంగా క్లబ్ నిర్వహణ, లయన్స్ పోర్టల్ వినియోగం, సమర్థవంతమైన సమావేశాల నిర్వహణ, వార్షిక ప్రణాళికలు, క్లబ్ స్థాయి సేవా లక్ష్యాలు, అధికారుల బాధ్యతలు వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణా సదస్సులు నిర్వహించారు. అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులకు విడివిడిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సమర్థవంతమైన సేవా నాయకత్వానికి అవసరమైన సూచనలు అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉందని అభిప్రాయపడ్డారు.

హార్ట్‌ఫుల్ సర్వీస్ హ్యాపీ ఫేసెస్ అనే నినాదంతో నిర్వహించిన ఈ పీఎస్టీ స్కూలింగ్ కార్యక్రమం సేవా భావనను మరింత బలోపేతం చేస్తూ, రాబోయే లయన్స్ సేవా సంవత్సరానికి దిశానిర్దేశం చేసిన విజయవంతమైన శిక్షణా శిబిరంగా నిలిచింది ఈ కార్యక్రమంలో లయన్స్ పెద్దలతో పాటు ఇరవై నాలుగు క్లబ్బుల నుండి క్లబ్స్ సీనియర్ నాయకులు లయన్ డిఆర్ డి లవకుమార్ రెడ్డి లయన్ జాన్ బన్నీ లయన్ తమ్మెర లక్ష్మి నరసింహ రావు జివిల్టి కో ఆర్డినేటర్ లయన్ చంద్రగిరి ప్రసాద్ లయన్స్ అజిత్ లయన్ కె రాంగోపాల్ లయన్ దాడిగల రమేష్ ఏరియా లీడర్ లయన్ రాజశేఖర్ రెడ్డి,లయన్ కృష్ణ జీవన్ బజాజ్,లయన్ శ్రీరామ్ శ్రీనివాస్ లయన్ కృష్ణా రెడ్డి లయన్ నాగబండి రవీందర్ లయన్ దుస్సా శివ శంకర్ లయన్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ లయన్ మాచర్ల భిక్షపతి లయన్ మర్యాల అశోక్ జోన్ ఛైర్మన్లు లయన్ పన్నీరు సారంగపాణి లయన్ కన్నా శ్రీనివాస్ లయన్ బానోత్ రవి నాయక్ లయన్ శ్యామ్ ప్రసాద్ లయన్ రఘు లయన్ గొడిశాల శివ రామ కృష్ణ మరియు ఇరవయి నాలుగు క్లబ్బుల ఆఫీసర్స్ అధ్యక్ష కార్యదర్శి కోశాధికారి మొదటి ఉప అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర విద్య శాఖ కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేష్‌కు భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో వినతి పత్రం



**నార్కట్పల్లి, మే18(క్విక్ టుడే న్యూస్ )**:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జవీ రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేయబడుతున్న పబ్లిక్ స్కూల్ గురించి భీమ్ ఆర్మీ నల్గొండ జిల్లా అధ్యక్షులు వద్దేపల్లి నాగరాజు కమిషన్ సభ్యులు వెంకటేష్ కు వివరిస్తూ నార్కట్ పల్లి మండలంలో 80 % బడుగు బలహీన వర్గాలకి చెందిన పేద విద్యార్థులు ఉండగా వారికి దూర ప్రాంతాలకి వెళ్లి ఉన్నంత విద్యాను అభ్యసించడం కోసం సరిగా రవాణ సౌకర్యం లేక విద్యార్థుల తల్లితండ్రులకు ఆర్థిక పరిస్థితి బాగులేక విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారు కావున నార్కట్ పల్లి పేద విద్యార్థులపై విద్య కమిషన్ దయచూపి నార్కట్ పల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ నీ తెలంగాణ ప్రభుత్వం జవీ రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా నిర్మించాలి అని తెలియజేస్తూ అదే విధంగా నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో గ్లానూ హైస్కూల్ లో అదనంగా ఒక 3 రూమ్ లు, విద్యార్థులకు టాయిలెట్స్ సరిగా లేక ఇబ్బంది పడుతున్నారు కావున మీరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారం ద్వారా మంజూరు చేయించ గలరని కోరారు ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు మారీదు శివ కృష్ణ, 6వ వార్డు సభ్యులు బకరం జనార్ధన్,ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ బోడ లింగస్వామి , మైనార్టీ పట్టణ అధ్యక్షుడు షాఖ జానీ, ఇూూ లింగోటం గ్రామ శాఖ అధ్యక్షుడు మెడబోయిన అశోక్, లింగాల దేవేందర్,ముప్పిడి కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 20న మెడికల్ షాపులు బంద్

**లితాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన నార్కెట్ పల్లి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్**

**నార్కెట్ పల్లి, మే 18(క్విక్ టుడే న్యూస్ ):** ద ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ పిలుపు మేరకు, ద తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్. ఆధ్వర్యంలో నార్కెట్ పల్లి తాసిల్దార్ వెంకటేశ్వరరావు, ఎస్ఐ కి సోమవారం నాడు మెమోరాండం ఇవ్వడం జరిగింది. అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ నార్కట్ పల్లి మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ గౌరవ అధ్యక్షుడు గర్దాస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నార్కెట్ పల్లి పట్టణం మరియు మండల అన్ని గ్రామాలలో, బుధవారం అనగా 20 మే 2026 బుధవారం రోజున, ఒకరోజు మందుల షాపుల బంద్. నిర్వహిస్తున్నాం కావున వినియోగదారులు. మాతో సహకరించి





తదనుగుణంగా మందులు కొనుగోలు చేసుకోవాలని ఆయన అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఆన్లైన్ మందుల అమ్మకాలు కార్పొరేట్ చైన్ ఫార్మసీలు చేస్తున్న భారీ డిస్కౌంట్ వల్ల సాధారణ రిటైలర్ హోల్సేల్ కెమిస్టు తీవ్రంగా నష్టపోతున్నారని అసోసియేషన్ ఆవేదన వ్యక్తం చేసింది అని ఆయన అన్నారు. ఫార్మా రంగంలో లాభాల మార్జిన్ చాలా అద్భుతంగా ఉంటుందని ఇలాంటి పరిమితంగా ఆన్లైన్ సంస్థల ఇచ్చే డిస్కౌంట్లకు తట్టుకొని దేశవ్యాప్తంగా లక్షలాదిమంది చిన్న మధ్యతర వ్యాపారులు ఏదోకపోవడం కష్టంగా మారిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలోనార్కెట్ పల్లి మండల కెమిస్ట్ ఒడ్రగ్గిస్ట్ అసోసియేషన్, అధ్యక్షులు సరాబు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చంద్రగిరి బిక్షం, కోశాధికారి మిర్యాల నాగేష్, నాగాచారి, పాల్గొన్నారు

## కార్తీకు పార్థివ దేహానికి పూలమాల వేసిన బాలకృష్ణ



**నార్కెట్ పల్లి, మే 18(క్విక్ టుడే న్యూస్ ):** నార్కెట్ పల్లి మండలం చెరువుగట్టు గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడుఆకవరపు కార్తీక్ గత కొద్దిరోజులుగా అనారోగ్యతో బాధపడుతూ ఆదివారం రోజున మృతి చెందడం. జరిగింది.వారి యొక్క పార్టీవాదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన ధైర్యం చెప్పిన.. చెరువుగట్టు మాజీ సర్పంచ్ మల్లబాలకృష్ణ ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు చొల్లేటి జ్ఞానేశ్వర్,వార్డు సభ్యులు దాసోజు కోటి. కడగంచి శంకర్. గబ్బర్,చీర శంకర్,కొమ్ము సురేష్. కొమ్ము అశోక్,తదితరులు పాల్గొన్నారు

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

మంగళవారం19 మే 2026 quicktodaynews.com



## కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి ఆధ్వర్యంలో 'దేశమే ప్రథమం' పోస్టర్ ఆవిష్కరణ



**జనగామ, మే 18 (క్విక్ టుడే న్యూస్):**

దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రముఖ ప్రజా వైద్యులు కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి నేతృత్వంలో 'దేశమే ప్రథమం' అనే పోస్టర్‌ను ఆవిష్కరించారు. సోమవారం జనగామలోని ఆయుష్మాన్ హాస్పిటల్‌లో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. దేశ ఆర్థికాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు సామాజిక బాధ్యతగా పాటించాల్సిన పలు కీలకమైన అంశాలను ఈ పోస్టర్ ద్వారా ప్రజల్లోకి తీసుకెళు న్నారు. పోస్టర్‌లోని ముఖ్యమైన అంశాలు సాధ్యమైనంత వరకు 'వర్క్ ఫ్రమ్ హోమ్' విధానానికి ప్రాధాన్యత ఇవ్వడం. బంగారం కొనుగోళ్ల నిలిపివేత, దేశ ఆర్థిక వ్యవస్థ దృష్ట్యా ఒక సంవత్సరం పాటు బంగారం కొనడం మానుకోవడం, పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించి, వీలైనంత వరకు ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించడం, వంట నూనె వాడకాన్ని గణనీయంగా తగ్గించడం, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, ప్రకృతి/సహజ సాగు వైపు పయనించడం, విదేశీ బ్రాండెడ్ ఉత్పత్తుల వాడకాన్ని తగ్గించి, స్వదేశీ వస్తువులను ఆదరించడం, అత్యవసరమైతే తప్ప ఒక ఏడాది పాటు విదేశీ పర్యటనలను నివారించడం అమలు పోస్టర్ పొందుపరిచారు. ఈ సందర్భంగా కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ. దేశ ప్రగతికి ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని, అందుకే 'దేశమే ప్రథమం' అనే నినాదంతో ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. రాబోయే రోజుల్లో అన్ని వర్గాల ప్రజలకు దీనిపై అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయిలో సభలు, సమావేశాలు నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కవులు, కళాకారులు, మేధావులు జి. కృష్ణ, అయిలా సోమనర్సింహాచారి, మంగళంపల్లి రాజు, పొట్టబత్తిని భాస్కర్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, చిలుమోజు సాయికిరణ్, రంగరాజు ప్రసాద్, బందెల నవీన్, పాల్గొన్నారు.

## ఉద్యమకారుల కమిటీ ఏర్పాటు పట్ల హర్షం

### సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**పాలకుర్తి: మే 18 (క్విక్ టుడే న్యూస్ ):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల కమిటీని ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తూ పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా వద్ద సోమవారం తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారులు కీలకపాత్ర పోషించారని తెలిపారు. సకల జనుల సమ్మె, రాస్తారోకో, రైలు రోకో, వంటావార్పు వంటి ఉద్యమ కార్యక్రమాల్లో ముందుండి పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఉద్యమంలో పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన గౌరవం, గుర్తింపు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ దేవ్ సింగ్, జిల్లా ఉద్యమకారులు బోరెడ్డి మల్లారెడ్డి, మండల అధ్యక్షులు అనుముల అంజిరావు, మండల ఉపాధ్యక్షులు ఎడవెల్లి దండయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఐరెండ్ల మార్కండేయ, నియోజకవర్గ కన్వీనర్ సంగి వెంకన్న, సలహాదారులు ఆరూరి సోమయ్య, గుగ్గిల్ల ఎల్లన్న, కోశాధికారి గాదపాక మహేందర్, గాదపాక యాకయ్య (కోట), సింగ మహేందర్ రాజు, పనికిరా చేరాలు, ఎడవెల్లి కొమరుమల్లు, టి. తిరుపతి రెడ్డి, గూడూరు లెనిన్, ఎడవెల్లి నాగన్న, కమ్మగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.ు

## ధాన్యానికి అనుగుణంగా లారీల సంఖ్య పెంచాలి

### రైస్ మిల్లులు, గోదాముల్లో అన్ లోడింగ్ వేగంగా చేయాలి.

### జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్.

### ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులతో, టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్.

**వేములవాడ, ప్రతినిధి మే 18**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి అనుగుణంగా లారీల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం వాహనాల ద్వారా దాన్యం తరలింపు హమాలీల సంఖ్య పెంపు అన్లోడింగ్ చేయడం రైతులకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై సోమవారం అదన కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పౌర సరఫరాల సహకారం శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, రవాణా ,మెప్మా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రతి రోజు ఉదయం 8 గంటలకు జిల్లా కలెక్టర్ అధికారులతో టెలి కాన్ఫిరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిస్తున్నారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న దాన్యం తూకం వేయడం తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు గోదాములకు తరలించడంపై అధికారులు దృష్టి సారించి క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుంచి తూకం వేసిన ధాన్యం బస్తాలను తరలించేందుకు సరిపడా వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో డిమాండ్ కు అనుగుణంగా వాహనాలు సమకూర్చాలని సూచించారు. రైస్ మిల్లులు అప్రల్ పార్క్ లో ధాన్యం అన్లోడింగ్ చేయడం కోసం అమాలీల కొరత లేకుండా చూడాలని డిమాండ్ కు అనుగుణంగా పెంచి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు హమాలీలకు భోజనం వైద్య సేవలు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు .కొనుగోలు కేంద్రాలు మిల్లుల వద్ద కేటాయించిన రెవెన్యూ ఇతర శాఖల సిబ్బంది సమన్వయం చేసుకొని విధులు నిర్వహించాలని క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## హట్యాతండా విద్యార్థిని శ్రావ్యకు ఈఏపీసెట్‌లో రాష్ట్ర స్థాయి 910 ర్యాంక్

### ఇంటర్‌లో 991 మార్కులు.. ఈఏపీసెట్‌లో అద్భుత ప్రతిభ చూపిన శ్రావ్య

### పట్టుదల ఉంటే విజయమే.. హట్యా తండా అమ్మాయి శ్రావ్య సత్తా

### సాధారణ కుటుంబంలో పుట్టి అసాధారణ విజయాన్ని అందుకున్న శ్రావ్య



**పాలకుర్తి మే 18(క్విక్ టుడే న్యూస్ ):**

ఈఏపీసెట్‌లో రాష్ట్ర స్థాయిలో 910 ర్యాంక్ సాధించిన పాలకుర్తి మండల విద్యార్థిని ఎం. శ్రావ్యకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి .పాలకుర్తి మండలం ముస్కోల్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని హట్యాతండాకు చెందిన ఎం. శ్రావ్య, తండ్రి చంద్రయ్య కుమార్తె. ఇటీవల విడుదలైన ఈఏపీసెట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 910 ర్యాంక్ సాధించి మండలానికి గర్వకారణంగా నిలిచింది. శ్రావ్య ఈఏపీసెట్‌లో 89.55 మార్కులు సాధించగా, ఇంటర్‌లో 991 మార్కులు, పదో తరగతిలో 9.2 జీపీఏతో ప్రతిభ కనబరిచింది. ఆమె గ్రావిటీ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యను అభ్యసించగా, పదో తరగతిని సెయింట్ మేరీస్ హై స్కూల్‌లో పూర్తి చేసింది. సాధారణ కుటుంబానికి చెందిన శ్రావ్య కష్టపడి చదివి రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించడం పట్ల గ్రామస్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆమె విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వమే కారణమని కుటుంబ సభ్యులు తెలిపారు. శ్రావ్య భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించి గ్రామానికి మరింత పేరు తీసుకురావాలని పలువురు ఆకాంక్షించారు.

## ఆరోగ్యమే అసలైన ఆస్తి.. యువతకు స్ఫూర్తినిచ్చిన టూ కే రన్

### పరుగులో ఉత్సాహం.. యోగాలో ఆరోగ్యం.. పాలకుర్తిలో క్రీడల సంబరం

### యువతలో ఉత్సాహం నింపిన టూ కే రన్

### పాలకుర్తిలో ఘనంగా యువజన క్రీడల వారోత్సవాలు

### టూ కే రన్‌కు జెండా ఊపిన ఎంపీడీఓ వేదవతి

### ఆరోగ్యమే మహాభాగ్యం.. యోగా ఆసనాలతో సందేశం

### రాజీవ్ చౌరస్తా నుంచి ప్రభుత్వ పాఠశాల వరకు టూ కే రన్

### క్రీడాస్ఫూర్తిని చాటిన యువత, విద్యార్థులు


### ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా క్రీడల సంబరం

### యువత ఆరోగ్యంపై అవగాహన కల్పించిన అధికారులు




**పాలకుర్తి, మే 18(క్విక్ టుడే న్యూస్ ):**

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న యువజన క్రీడల వారోత్సవాల్లో భాగంగా పాలకుర్తి మండల కేంద్రంలో సోమవారం టూ కే రన్ ఘనంగా నిర్వహించారు. రాజీవ్ చౌరస్తా నుంచి ప్రభుత్వ పాఠశాల వరకు నిర్వహించిన ఈ టూ కే రన్‌ను ఎంపీడీఓ వేదవతి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా యువత ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ యోగా ఆసనాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై పవన్ కుమార్, ఎంఈఓ నర్సయ్య , మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కమ్మగాని విజయ, ప్రధానోపాధ్యాయులు పాయం శోభారాణి, వ్యాయామదర్శకులు సోమ్మల్లు, యాదగిరి, చెన్నూరు సర్పంచ్ శ్రీనివాస్, శాతాపురం సర్పంచ్ లోనే శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, పోలీసులు, క్రీడాకారులు, యువకులు, విద్యార్థులు, వాకర్స్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని ఈ సందర్భంగా అధికారులు సూచించారు.





## కాసర్లగడ్డ సెంటర్‌లో పోలీసుల భారీ తనిఖీలు

### నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు జరిమానాలు

### యువతపై తల్లిదండ్రులు నిఘా పెట్టాలన్న సీఐ రాజుగౌడ్

**ముత్తారం ప్రతినిధి, మే 18**



ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముత్తారం మండల కేంద్రంలోని కాసర్లగడ్డ కూడలిలో సోమవారం సాయంత్రం పోలీసులు భారీ ఎత్తున సామాజిక అనుసంధాన తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజుగౌడ్ ఆధ్వర్యంలో ముత్తారం, మంథని, రామగిరి సబ్ ఇన్స్పెక్టర్లు రవికుమార్, దేగ రమేష్, తాడవేని శ్రీనివాస్ తమ సిబ్బందితో కలిసి ఈ తనిఖీల్లో ఉమ్మడిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాహనాల రాకపోకలను నిలిపివేసి క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా సుమారు 75 ద్విచక్ర వాహనాలు, 1 నాలుగు చక్రాల వాహనం, 1 సరుకు రవాణా వాహనాన్ని ఆపి వాటికి సంబంధించిన పత్రాలను పరిశీలించి, నిబంధనలను ఉల్లంఘిస్తూ నడుపుతున్న పలు వాహనాలకు అక్కడికక్కడే చలాన్లు విధించారు. వాహనాల తనిఖీ అనంతరం స్థానిక ప్రజలకు, యువతకు పోలీసులు పలు సామాజికాంశాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజుగౌడ్ మాట్లాడుతూ పెరిగిపోతున్న అంతర్జాల మోసాల పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యువతను పాడుచేస్తున్న గంజాయి మహమ్మారి వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, చిన్న వయసులోనే చెడు అలవాట్లకు బానిసైతే భవిష్యత్తు నాశనమవుతుందని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, సెల్‌ఫోన్ వినియోగంపై ప్రత్యేక నిఘా ఉంచాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని, మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. గ్రామాల్లో అక్రమ మద్యం, బెల్ట్ షాపుల నిర్వహణపై నిఘా ఉంటుందని, రాత్రి 10 గంటల లోపు వాటిని మూసివేయాలని ఆదేశిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలంతా పోలీసులకు సహకరించాలని కోరారు.

## దివ్యాంగుల ఇబ్బందులు.. స్పందించిన కలెక్టర్

### ఇద్దరికీ తక్షణమే బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిల్లు అందజేత

**వేములవాడ, ప్రతినిధి మే 18**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో,ఇద్దరు దివ్యాంగుల ఇబ్బందులను చూసి చలించిన జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ వెంటనే స్పందించారు.వారి సమస్యకు పరిష్కారం చూపారు. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన ఉప్పుల శ్రీనివాస్, ముస్తాబాద్ మండలం గూడెం కొమ్మిరే పరశురాములు అనే దివ్యాంగులు సోమవారం ఐడి ఓసి కి పని నిమిత్తం వచ్చారు. వారిని చూసిన జిల్లా కలెక్టర్ ఎక్కడి నుంచి వచ్చారు? ఏ సమస్యపై వచ్చారో అడిగి తెలుసుకున్నారు .తాము పనులపై బయటికి వెళ్లేందుకు, పనులు చేసుకునేందుకు ఇబ్బంది పడుతున్నామని తెలుపగా తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ వారికి బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిల్లు అందజేయాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజ్యం ను ఆదేశించారు. వారి ఇద్దరికీ వెంటనే బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు, హెల్మెట్ జిల్లా కలెక్టర్ అందజేశారు. తమ సమస్య, ఇబ్బందులను అర్థం చేసుకొని మానవత దృక్పథంతో బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిల్లు అందజేసిన జిల్లా కలెక్టర్ గారిమ అగర్వాల్ కు దివ్యాంగులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# అన్నపురెడ్డిగూడెం గ్రామంలో ఘనంగా గంగమ్మ జాతర వేడుకలు







చల్ల వెంకన్న గ్రామ పెద్ద గొల్ల

**వేములపల్లి, ఏప్రిల్ 18(క్విక్ టుడే )**

వేములపల్లి మండలం అన్నపురెడ్డిగూడెం గ్రామంలో సోమవారం గంగమ్మ జాతర వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని యాదవ కుల మహిళలు, గ్రామ మహిళలు తమ బోనాలను అమ్మవారికి సమర్పించుకొని తమ మొక్కులను సమర్పించుకున్నారు. తదనంతరం గ్రామంలోని యాదవ సోదరులు అమ్మవారికి తమ మొక్కుల రూపంలో మేక పోతులను సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యాదవ కుల సంఘ పెద్ద చల్ల వెంకన్న, గ్రామ సర్పంచ్ చల్ల శ్రీదేవి శ్రీను, చల్ల అంజి, నన్నే పోయిన మోహన్, రావుల సైదులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సీబీఎస్ఈ 12వ తరగతి ఫలితాల్లో "పల్లవి" ప్రతిభ

## సత్తాచాటిన పల్లవి అంతర్జాతీయ పాఠశాల, గండిపేట విద్యార్థులు







**హైదరాబాద్, మే18; (క్విక్ టుడే న్యూస్):**

పల్లవి అంతర్జాతీయ పాఠశాల, గండిపేట 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన సిబిఎస్ఈ 12వ తరగతి బోర్డు పరీక్షల్లో మరోసారి అద్భుతమైన ఫలితాలను సాధించి తన విద్యా ప్రామాణికతను ఘనంగా చాటుకుంది. పాఠశాల విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించడం విశేషం. ఈ ఘనవిజయం విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం మరియు తల్లిదండ్రుల సహకారానికి నిదర్శనంగా నిలిచింది.మొత్తం 40 మంది విద్యార్థులలో పలువురు హ్యూమానిటీస్, సైన్స్ మరియు కామర్స్ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభకనబరిచారు. అభయ్ ప్రతాప్ సింగ్ 95.4%, ధేర్య నెమా 95%, నిషిత మిశ్రా 94.2%, సహజ్ ముక్కా 94% మార్కులతో అగ్రస్థానాల్లో నిలిచారు. అదేవిధంగా 10 మంది విద్యార్థులు 90% పైగా మార్కులు సాధించగా, 25 మంది విద్యార్థులు 89% పైగా మార్కులు సాధించి విజయ బావుటాలను ఎగురవేసారు. సైకాలజీ, మాస్ మీడియా మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ వంటి సబ్జెక్టుల్లో విద్యార్థులు సెంటమ్ లు మరియు జాతీయ స్థాయి ర్యాంకులు సాధించడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. వృత్తి నైపుణ్యాలకు సంబంధించిన సబ్జెక్టుల్లో కూడా అద్భుత ఫలితాలు రావడం ద్వారా పాఠశాల విద్యార్థుల్లో భవిష్యత్ లో నైపుణ్యాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నదని స్పష్టమవుతోంది. ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం మరియు ప్రధానోపాధ్యాయురాలు హేమ మాడబుషి హృదయపూర్వకంగా అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# అంగరంగ వైభవంగా రాయికల్ ఎల్లమ్మ పట్నాలు ప్రారంభం




**రాయికల్, మే 18**

రాయికల్ పట్టణంలో ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు,పట్నాలు నిర్వహిస్తున్నట్లు గౌడ సంఘం అధ్యక్షులు ఎనుగందుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.తేది:20-05-2026 బుధవారము రోజున గంగస్నానలు, పూజతేది: 21-05-2026 నుండి 23-05-2026 రోజు వరకు జోగు కార్యక్రమముతేది: 24-05-2026 ఆదివారము రోజున సా॥ 5 గం॥ల నుండి పోచమ్మ బోనాలు.తేది: 25-05-2026 సోమవారము రోజున పుట్ట బంగారం, "మహా అన్న ప్రసాదం", లంద పూజ, రాత్రి ఎల్లమ్మ బోనాలుతేది: 26-05-2026 మంగళవారము రోజున శ్రీ రేణుక ఎల్లమ్మ పట్నాలు25-05-2026 మహా అన్నప్రసాదం కలదు.ఈ కార్యక్రమంలో కోశాధికారి బండి ప్రవీణ్, ఉపాధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్, కమిటీ సభ్యులు తదితరులున్నారు.

# మిల్లర్లతో కుమ్మక్కై రైతులను దోచుకుంటున్నారు

## తరుగు లేకుండా ధాన్యాన్ని తుకం వేయాలి

## బిఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి

**నల్గొండ/కలెక్టరేట్ (క్విక్ టుడే న్యూస్)**







నల్లగొండ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ వేదికగా కాం గ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై మాజీ ఎమ్మెల్యే కం చర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రైతు మహాధర్నా కే వలం ఒక నిరస నలా కాకుండా, బీఆర్ఎస్ రాబోయే కాలంలో పవర్లోకి రావ డానికి గల స్పష్టమైన పొలిటికల్ అ జెండాను చాటిచెప్పిందని చెప్ప వచ్చు. ఈ ధర్నాలో మా జీ మంత్రి జగదీష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎం పీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు భాస్కర్ రావు, గాదరి కిషోర్ కుమార్, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, నాయకులు ఒంటెద్దు నర్సింహా రెడ్డి స హా వేలాది మంది రైతులు, గులాబీ సైని కులు కదం తొక్కారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ కీలక నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమా ర్ సీఎం రే వంత్ రెడ్డి లక్ష్యంగా భవిష్యత్ రాజకీయాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు.ఒకప్పుడు కేసీఆర్ సీఎం ఉన్న ప్పుడు పంట చేతికి రావడాని కి మూడు నెలల ముందే రి వ్యూలు చేసి, కేంద్రం మెడలు వంచి ధాన్యం కొనిపించారు. కానీ ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి రోజుకు 18 గంటలు రి వ్యూలు చేస్తున్నారట, ఆరివ్యూలు రైతుల కోసం కాకుండా కేవలం రియల్ ఎస్టేట్ లాభాల కోసం, మూసి సుందరీకరణ వెనుక ఉన్న వ్యాపారాల కోసం మాత్రమేనని దు య్యబట్టారు. ప్రధాని మోదీ పక్కన కూర్చుని రేవంత్ రెడ్డి రైతుల గు రించి అడగలేదని, కేవలం తన రియల్ ఎస్టేట్ ప్రయోజనా ల కోసమే అడిగారని ఆరోపించారు.మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ తన మార్క్ స్పీచ్ తో కాం గ్రెస్ మంత్రులపై, ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో వి రుచుకుపడ్డారు."కేసీఆర్ రాకముందు తెలంగాణ లో రైతుల కష్టాలు, ఫ్లోరైడ్ భూతం ఎలా ఉండేవో సరిగ్గా 12 ఏళ్ల త ర్వాత కాంగ్రెస్ తెచ్చిన శాపంతో మళ్ళీ అదే దుస్థితి వచ్చిం దని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నల్లగొండ పై ప్రత్యేక దృష్టి పెట్టి, 2013లో కేవ లం 3 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉ న్న ధాన్యపు దిగుబడిని 2023 నా టికి 40 లక్షల మెట్రిక్ టన్ను లకు కేసీఆర్ పెంచారని, కరోనా కష్టకా లంలోనూ కల్లాల వ ద్దకే వచ్చి కొనుగోలు చేసిన మహానుభావుడు కేసీఆర్ అని కొనియాడుతూ గుర్తు చేశారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రులపై జగదీష్ రెడ్డి తీవ్ర ఆరో పణలు చేశారు. సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమా ర్ రెడ్డికి అస్సలు సో యి లేదని, హెలికాప్టర్లు లేనిదే ఆ యన కాలు కదపరని, ధాన్యం కొనుగోళ్లపై కనీసం రివ్యూ చేసే తీ రిక కూడా లేదంటూ ఎద్దేవా చేశారు. మిల్లింగ్ మాఫియాతో జిల్లా మం త్రులు కుమ్మక్కై కమిషన్లు దండు కుంటున్నారని, అందుకే క్వింటాకు 10 కిలోల తరుగు తీస్తూ రైతుల ర క్తాన్ని తాగుతున్నా మంత్రులు మౌనంగా ఉన్నారని ఆరోపించా రు. వడ్లలో తరుగు తీస్తే రైతులు చెప్పులతో కొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నా యని హెచ్చరించారు.నేను మంత్రిగా ఉన్నప్పుడు రోజుకు 500 కిలోమీటర్లు కా ర్ల లో తిరుగుతూ, రోజుకు మూడు రివ్యూలు చేస్తూ రైతులను కడుపులో పెట్టు కుని చూసుకున్నామని, ఇప్పుడు ఒక్క మంత్రి కూడా క్షేత్రస్థాయిలో కనపడటం లేదని విమర్శించా రు.ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అసలైన కాంగ్రెస్ కాద ని, ఇది మోదీ, చంద్రబాబులకు పుట్టిన హైబ్రిడ్ కాంగ్రెస్ అని జగదీష్ రెడ్డి అభివ ర్ణించారు. కాంగ్రెస్లోని లీడర్లు సైతం ఈ పాలన నచ్చక బీఆర్ఎస్ తో కలిసి నడవడానికి సిద్ధంగా ఉ న్నారని భవిష్యత్ రాజకీయ బాంబు పేల్చారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వెంటనే దోపిడీని ఆపి, తడిసిన ధా న్యంతో సహా ప్రతీ గింజనూ భేషరతుగా కొనాలని డిమాం డ్ చేస్తూ రైతుల ప క్షాన బీఆర్ఎస్ పోరాటం ఆగేది లేదని హె చ్చరించారు. ఈ కార్యక్ర మంలో నాయకులు కటికం సత్త య్య గౌడ్, నిరంజన్ వలీ, మందడి సైది రెడ్డి, రేగట్టే మల్లి కార్జున్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు సిరిగిరి వెంకట్ రెడ్డి, తండు సైదులు గౌడ్, మాలే శరణ్య రెడ్డి, కరీం పాషా, కంచర్ల కృష్ణారెడ్డి, జమాల్ ఖాద్రి, సింగం రామ్మోహన్, బోనగిరి దేవేందర్, రావుల శ్రీనివాస్ రెడ్డి, 30 వ డివిజన్ ఇంచార్జ్ షేక్ జాంగిర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కష్టాలను తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...

**చీకటాయిపాలెం ఐకెపి సెంటర్లో గన్ని బస్తాల కొరత లేదు..**

**బిఆర్ఎస్ నాయకులారా ఇకనైనా అసత్యపు ప్రచారాలు మానుకోండి..**

**గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్ చిదురాల కృష్ణమూర్తి, పొడకంటి సరస్వతి శేఖర్.**





**తొర్రూర్,మే18(క్విక్ టుడే న్యూస్)**

రైతుల కష్టాలను తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని చీకటాయపాలెం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ చిదురాల కృష్ణమూర్తి,పొడకంటి సరస్వతి శేఖర్ లు అన్నారు. చీకటాయిపాలెం గ్రామంలో గత రెండు రోజులుగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఐకెపి సెంటర్ నిర్వహణపై చేస్తున్న అసత్యపు ఆరోపణలపై గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ స్పందిస్తూ... సోమవారం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేయడం జరిగింది. అనంతరం వారు సంయుక్తంగామాటా ్లడుతూ....గ్రామంలోని కొనుగోలు సెంటర్లో గన్ని బస్తాల కొరత లేదని టిఆర్ఎస్ పార్టీ నాయకులు కావాలనే రైతులను ఆందోళనకు గురి చేస్తున్నారని అన్నారు.పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి ఆదేశానుసారం తొర్రూర్ మండలంలో మన గ్రామానికి అధికంగా లారీలు రావడం మూలంగా పదివేల బస్తాలు కాంటాలు నిర్వహించి మిల్లులకు తరలించడం జరిగింది. మిల్లులోకి తరలించిన అన్ని బస్తాలలో ఏ ఒక్క రైతుకు కూడా కట్టింగ్ లేకుండా అన్లోడ్ జరిగిందని అన్నారు.రెండు రోజుల క్రితమే మరల పదివేల గన్ని బస్తాలు అందుబాటులోకి తేవడం జరిగింది. వీటిని కూడా సీరియల్ ప్రకారమే కాంటాలు నిర్వహించి ధాన్యాన్ని మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సెంటర్ ఇన్చార్జికి సూచించినట్లు తెలిపారు. అంతేకాకుండా సీరియల్ ప్రకారమే కొంతమంది రైతులకు సర్పంచ్ తానే దగ్గరుండి ఏ గొడవలు లేకుండా గన్ని సంచులు ఇప్పియడం జరిగింది.కావాలనే బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని,ప్రతి విషయాన్ని పార్టీ పరంగా చూడకుండా గ్రామ అభివృద్ధికి తోడ్పడే విధంగా ఉండాలని అన్నారు.

అనంతరం గ్రామ పార్టీ అధ్యక్షుడు బూరుగుల దస్తగిరి మాట్లాడుతూ,గత ప్రభుత్వంలో సెంటర్లలోకి ఒక్క లారీ కూడా రాలేని సందర్భంలో రైతుల సొంతంగా ట్రాక్టర్లు మాట్లాడుకుని మిల్లులోకి వెళ్తే, మిల్లర్లు ఒక ట్రాక్టర్ కి పది నుంచి 20 బస్తాలు కటింగ్ అవుతున్నాయని రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్న ఆరోజు కనీసం రైతుల పక్షంలో ఒక్క టిఆర్ఎస్ నాయకులు కూడా మాట్లాడలేదు కానీ ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రతి సెంటర్ కి ప్రభుత్వమే లారీలను పంపిస్తున్న, లారీలు రావట్లేదని అబద్ధపు మాటలు మాట్లాడడం, గన్ని బస్తాలు ఉన్న లేవని చెప్పడం రైతులు ప్రజలు గమనిస్తున్నారని, ఇప్పటికైనా ఈ చిల్లర రాజకీయాలు మానుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చిన్నాల వేణు, వార్డు సభ్యులు వేల్పుగొండ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె దయాకర్, వేల్పుగొండ చిన్న వెంకన్న,తండు యాకయ్య,సింగం దామోదర్, వేల్పుగొండ ఉప్పలయ్య, కొండ లింగయ్య, రైతులు కొండ కొమురయ్య,కొండ శ్రీశైలం, బూర్గుల దేవదానం, జీడిగంటి సోమయ్య, వేల్పుగొండ వెంకట్నర్సు తదితరులు పాల్గొన్నారు.

# మైదంబండలో ఉచిత కుట్టు శిక్షణ ముగింపు

## మహిళలు ఆర్థికంగా ఎదగాలన్న సర్పంచ్ శివకుమార్

## శిక్షకురాలు సునీత సర్పంచ్‌కు ఘన సన్మానం

**మంథని ప్రతినిధి, మే 18**

ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామ పంచాయతీలో అలీఫ్ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం సోమవారం విజయవంతంగా ముగిసింది. గత 30 రోజులుగా గ్రామంలోని మహిళలకు ఎంతో ఓపికతో, నైపుణ్యంతో శిక్షణ ఇచ్చిన శిక్షకురాలు కే సునీతను శిక్షణ తీసుకున్న మహిళలు ఘనంగా సన్మానించారు. అలాగే గ్రామంలో మహిళల అభ్యున్నతికి కృషి చేస్తూ, ఈ ఉచిత శిక్షణా శిబిరం విజయవంతం కావడానికి పూర్తి సహకారం అందించిన మైదంబండ సర్పంచ్, ముత్తారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బియ్యాని శివకుమార్‌ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ శివకుమార్ మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో రాణించి, ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతోనే ఈ శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక సహకారంతో అలీఫ్ సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంత మహిళలకు ఇలాంటి ఉచిత శిక్షణలు అందించడం అభినందనీయమని సర్పంచ్ కొనియాడారు. మహిళలు ఈ శిక్షణను కేవలం నేర్చుకోవడానికే పరిమితం చేయకుండా, భవిష్యత్తులో సొంతంగా వ్యాపారం లేదా ఉపాధిగా మార్చుకుని కుటుంబానికి ఆర్థిక ఆసరాగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఐకేపీ సిబ్బంది, అలీఫ్ సంస్థ ప్రతినిధులు మరియు శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు.

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
CINEMA
QUICK TODAY
quicktodaynews.com
మంగళవారం 19 మే 2026




## డేటింగ్‌లో శ్రీలీల

### రూమర్స్‌ను ఖండించిన తల్లి స్వర్ణలత

నటి శ్రీలీల, క్రికెటర్ తిలక్ వర్మ డేటింగ్‌లో ఉన్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలు జోరందుకున్నాయి. దీంతో శ్రీలీల తల్లి స్వర్ణలత వాటిని ఖండిస్తూ శ్రీలీల పెళ్లికినటి శ్రీలీల ఇంకా సమయం ఉందని చెప్పారు. సోషల్ వి□డియాలో వస్తోన్న వార్తలు పూర్తిగా అవాస్తవం, నిరాధారం. ఇలాంటి కథలు ఎలా పుట్టుకొస్తాయో తెలియట్లేదు. ఈ వార్తలలో అణువంత కూడా నిజం లేదు. శ్రీలీల ప్రస్తుతం తన చదువు, యాక్టింగ్‌లో బిజీగా ఉంది. ఏ మాత్రం విరామం దొరికినా నీట్`పీజీ ఎగ్జామ్‌కు ప్రిపేర్ అవుతోంది. ఇలాంటి వ్యక్తిగత విషయాల గురించి ఆలోచించ డానికి ఆమెకు మరో ఐదారు సంవత్సరాల సమయం ఉందని స్పష్టతనిచ్చారు. 2025 డిసెంబర్‌లో శ్రీలీల`తిలక్ ఇద్దరూ తిరుమలను సందర్శించడం, వాంఖడే టీ20 మ్యాచ్‌లో నటి సందడి చేయడం.. ఇవి రెండూ ఉద్దేశపూర్వకంగా జరగ లేదని ఆమె అన్నారు. వాటి ఆధారంగా కథలు అల్లుకుపో వద్దని కోరారు. గతంలో కూడా శ్రీలీలపై ఇలాంటి వార్తలు వచ్చినప్పుడు స్వర్ణలత ఖండించారు. బాలీవుడ్ నటుడు కార్తిక్ ఆర్యన్‌తో ఆమె రిలేషన్‌లో ఉన్నట్లు బీటౌన్‌లో కథనాలు రాగా వాటిని ఖండించారు. కార్తిక్ ఆర్యన్ తల్లి, నేనూ ఇద్దరం గైనకాలజిస్టులం. మా వైద్య నేపథ్యం కారణంగా వృత్తిపరంగా కలుసుకుంటాము. దురదృష్ట వశాత్తూ.. అందరూ శ్రీలీల, కార్తిక్‌లకు రిలేషన్ ఉందని రాయడం మొదలుపెట్టారని ఖండించారు.






## పెద్దికి సెన్సార్ క్లియరెన్స్

### 3గంటల రన్ టైమ్ అంటూ ప్రచారం

రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సన దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న పాన్ ఇండియా రస్టిక్ స్పోర్ట్స్ డ్రామా పెద్ది విడుదలకు సిద్ధమవుతోంది. వృద్ధి సినిమాస్ పతాకంపై నిర్మాత వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రం తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని విడుదల దిశగా మరో అడుగు ముందుకు వేసింది. చిత్రానికి సెన్సార్ బోర్డు నుంచి అధికారిక క్లియరెన్స్ లభించినట్లు సమాచారం. దీంతో పాటు ఈ సినిమాకు సంబంధించిన రన్‌టైమ్, సెన్సార్ టాక్ ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. సాధారణంగా ప్రస్తుతం కమర్షియల్ చిత్రాలు రెండున్నర గంటల లోపే ఉండేలా దర్శకులు ప్లాన్ చేస్తున్నారు. అయితే 'పెద్ది' విషయంలో దర్శకుడు బుచ్చిబాబు కథపై పూర్తి నమ్మకంతో భారీ నిడివిని ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రం దాదాపు 3 గంటల 9 నిమిషాల (189 నిమిషాలు) రన్‌టైమ్‌తో సెన్సార్ పూర్తి చేసుకుందని సమాచారం. రంగస్థలం తర్వాత రామ్ చరణ్ కెరీర్‌లో ఇంతటి సుదీర్ఘ నిడివితో వస్తున్న సినిమా ఇదే కావడం విశేషం. సినిమాలోని భావోద్వేగాలు, యాక్షన్ ఎలిమెంట్స్, కథలోని తీవ్రత ప్రేక్షకులను మొత్తం ప్రయాణంలో కట్టి పడేస్తాయని చిత్ర బృందం ధీమాగా ఉంది. ఎక్కడా కథ నెమ్మదించకుండా స్క్రీన్‌ప్లేను బుచ్చిబాబు ప్రత్యేకంగా డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రం 1980ల కాలం నాటి గ్రావిÖణ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కింది. గ్రావిÖణ ప్రాంతాల్లో ఉండే జీవన విధానం, క్రీడా సంస్కృతి, మనుషుల మధ్య ఉన్న భావోద్వేగాలు, పంతాలు, పట్టింపులను కథలో ప్రధానాంశాలుగా తీసుకున్నట్లు సమాచారం. ఈ సినిమాలో రామ్ చరణ్ పూర్తిగా కొత్త రస్టిక్ లుక్‌లో కనిపించనున్నారు. పాత్ర కోసం ఆయన తన శరీరాకృతిని కూడా ప్రత్యేకంగా మార్చుకున్నట్లు ఇప్పటికే విడుదలైన పోస్టర్లు స్పష్టం చేశాయి. ఈ లుక్‌కు అభిమానుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. సెన్సార్ బృందం నుంచి కూడా సినిమాకు మంచి స్పందన వచ్చినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా రామ్ చరణ్ నటన, బుచ్చిబాబు మేకింగ్, సినిమాలోని ఎమోషనల్ కంటెంట్ ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయని టాక్ వినిపిస్తోంది. కేవలం యాక్షన్ మాత్రమే కాకుండా కథలోని భావోద్వేగాలు ప్రేక్షకులను కదిలించే స్థాయిలో ఉంటాయని కూడా సమాచారం.



## అట్లీ-ప్రియ దంపతులకు కూతురు

### మియూగా నామకరణం చేసినట్లు వెల్లడి

తమిళ దర్శకుడు అట్లీ కుటుంబంలో ఇటీవల ఆనందం రెట్టింపైంది. స్టార్ దర్శకుడు అట్లీ, ఆయన భార్య ప్రియ దంపతులకు ఇటీవల పండంటి ఆడబిడ్డ జన్మించింది. ఇప్పుడు తమ చిన్నారి కుమార్తెకు పెట్టిన ప్రత్యేకమైన పేరు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. గత ఏప్రిల్‌లో జన్మించిన తమ కుమార్తెకు అట్లీ దంపతులు 'మియూ' అనే ప్రత్యేకమైన పేరును ఖరారు చేశారు. పాప పుట్టిన దాదాపు నెల రోజుల తర్వాత, ఆదివారం సోషల్ విÖడియా ద్వారా ఈ పేరును అధికారికంగా వెల్లడించారు. ఈ సందర్భంగా చిన్నారి చేతిని ప్రేమగా పట్టుకున్న ఓ మధురమైన ఫోటోను అభిమానులతో పంచుకున్నారు. ఆ పోస్ట్‌లో వారు, మా హృదయాలకు ఒక కొత్త ఇల్లు దొరికింది. ఆమె పేరు మియÖ. మా గుండెల్లో అత్యంత పెద్ద స్థానాన్ని సంపాదించుకున్న చిన్నారి దేవత అంటూ భావోద్వేగంగా రాసుకొచ్చారు. ఈ పేరును ప్రత్యేకంగా నిలబెట్టింది దాని అర్థమే. సాధారణంగా భారతీయ లేదా సంస్కృత మÖలాల పేర్లు ఎక్కువగా కనిపిస్తుంటాయి. అయితే అట్లీ దంపతులు జపనీస్ సంస్కృతి నుంచి ఈ పేరును ఎంపిక చేసుకున్నారు. జపనీస్ భాషలో 'మియÖ' అంటే అందం, ప్రేమ, పవిత్రమైన సౌమ్యత కలిగిన వ్యక్తి అనే అర్థం వస్తుంది. ఈ విభిన్నమైన పేరు నెటిజన్లను ఆకట్టుకుంటోంది. సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ విÖడియాలో అట్లీ దంపతులకు అభినందనలు తెలియజేస్తున్నారు. కాగా, అట్లీ`ప్రియ దంపతులకు ఇప్పటికే ఒక కుమారుడు కూడా ఉన్నాడు.




## కాఫీ కప్పులో తుఫాన్

### కురుప్పలో విజయ్ అంటూ.. ప్రచారం

సూర్య, త్రిష ప్రధాన పాత్రల్లో ఆర్‌జే బాలాజీ తెరకెక్కించిన చిత్రం 'కరుప్పు' తెలుగులో వీరభద్రుడుగా తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా ఆదరణ సొంతం చేసుకుంటోంది. ప్రస్తుతం సోషల్ విడియాలో ఈ మవీకి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం వైరల్ అవుతోంది. ఇందులో విజయ్ నటించారంటూ ఓ వీడియో తెగ చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రంలో లోకేశ్ కనగరాజ్ తెరకెక్కించిన సూపర్ హిట్ మవీ 'లియో' చిత్రానికి సంబంధించిన రిఫరెన్స్ ఉన్నట్లు నెటిజన్లు గుర్తిస్తున్నారు. 'కరుప్పు'లో వచ్చే ఒక సన్నివేశంలో ఎవరో కాఫీ పెడుతున్నట్లు చూపిస్తారు. అయితే ఆ కాఫీ పెడుతున్న వ్యక్తి మరెవరో కాదు.. 'లియో' సినిమాలోని పార్థిబన్ (విజయ్) క్యారెక్టరేనని ఊహించుకుంటున్నారు. పైగా ఈ సన్నివేశానికి ముందు కాఫీ షాప్‌లో సర్వర్.. 'నీకు స్పెషల్ లియో కాఫీ తెస్తాను' అనడం.. అక్కడ కాఫీ పెడుతోన్న వ్యక్తిని వెనక నుంచి మాత్రమే చూపించడంతో అందరూ విజయ్ అతిథి పాత్రలో నటించారా! అని మాట్లాడుకుంటున్నారు. ఇక్కడ మరో ఆసక్తికర విషయం ఏమిటంటే.. కాఫీ షాప్ సన్నివేశంలో కనిపించిన శాండీ, జననీ ఇద్దరూ విజయ్ 'లియో'లోనూ కాఫీషాప్ సీన్‌లో నటించారు. ఈ సన్నివేశంపై నెటిజన్లు ఆసక్తికర కామెంట్స్ పెడుతున్నారు. 'ఈ సీన్ వచ్చినప్పుడు థియేటర్ అరుపులతో దద్దరిల్లింది' అని ఒకరు అనగా.. కరుప్పు' సినిమాలో ఆ కాఫీ కప్పు, ఆ మేకింగ్ సెటల్ చూస్తుంటే కచ్చితంగా అది 'లియో' సినిమాలోని పార్థిబన్ కేఫ్ రిఫరెన్సే. ఆర్జే బాలాజీ నిజంగానే గట్టి ప్లాన్ చేశారు అని మరో నెటిజన్ కామెంట్ పెట్టారు.

**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com